ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 256, పేజీలు - 09

ఆదివారం, డిసెంబర్ 24, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4, BESIDE OLD POLICE STATION, CHATRINAKA

# ఫైర్ జోన్‌లా మారుతున్న హైదరాబాద్


గుడిమల్కాపూర్ అంకుర ఆస్పత్రిలో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** హైదరాబాద్ ఫైర్ జోన్‌లో మారిపోతోంది. ఈ మధ్యకాలంలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. చలికాలంలోనే ఈ స్థాయిలో అగ్ని ప్రమాదాలు జరుగుతుంటే వచ్చే వేసవిలో పరిస్థితి ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది.

## గుడిమల్కాపూర్ లోని ఆస్పత్రిలో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్ నగరంలో మరో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గుడిమల్కాపూర్ లోని అంకుర ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం సంభవించింది. పది అంతస్తుల భవనంలో ఓచోట మంటలు చెలరేగి, క్రమంగా మిగతా అంతస్తులకు మంటలు వ్యాపించాయి. ఐదో అంతస్తులో మంటలు చెలరేగడంతో అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చారు. తీవ్రంగా శ్రమించి హాస్పిటల్ లో చెలరేగిన మంటల్ని ఆర్పివేశారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో అక్కడికి చేరుకోవడంతో ప్రాణనష్టం తప్పిందని సిబ్బంది చెబుతున్నారు. కింది ఫ్లోర్ లలో మంటలు చెలరేగాయి. క్రమంగా పై అంతస్తు వరకు మంటలు వ్యాపించినట్లు సమాచారం. హాస్పిటల్ లో బిల్డింగ్ ఎలివేషన్ మెటీరియల్ కు నిప్పు అంటుకోవడంతో మంటల తీవ్రత అధికమైనట్లు భావిస్తున్నారు. మంటల్ని గమనించిన హాస్పిటల్ సిబ్బంది పేషెంట్లను వేరే ఫ్లోర్ లోకి తరలిస్తున్నారు. ఈ హాస్పిటల్ లో అధికంగా పేషెంట్లు చిన్నారుల, గర్భిణీలు కావడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్నిప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి అక్కడికి చేరుకుని మంటల్ని ఆర్పివేయడంతో ముప్పు తప్పింది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## పంజాగుట్టలో ప్రమాదం

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. ఓ భవనంలోని ఆరో అంతస్తులో మంటలు చెలరేగగా, ఓ కుటుంబం అందులోనే చిక్కుకుపోయింది. వెంటనే అక్కడికి చేరుకున్న పంజాగుట్ట ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రవణ్ కుమార్, తలుపు బయట నుంచే ప్రమాదంలో చిక్కుకున్నవారిని బయటకు రప్పించారు. ప్రాణాలకు తెగించి లోపలికి వెళ్లి కుటుంబాన్ని రక్షించిన కానిస్టేబుల్ ను అంతా అభినందించారు. ఇప్పటి వరకు హైదరాబాద్‌లో చాలా ప్రమాదాలు జరిగాయి.

## స్వప్నలోక్ ప్రమాదం మర్చిపోలేం

అగ్ని ప్రమాదాలు అంటే భయకంపితులను చేసే ప్రమాదం స్వప్నలోక్ కాంప్లెక్స్ ప్రమాదం. ఈ దుర్ఘటనలో ఆరుగురు సజీవ దహనమయ్యారు. సికింద్రాబాద్ లోని స్వప్నలోక్ కాంప్లెక్స్ 7, 8 అంతస్థులో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చాలా మంది చిక్కుకున్నారు. వారిలో ఆరుగురు ఊపిరి ఆడక మృతి చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి కొందర్ని రక్షించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలు ఆర్పారు.

## ప్రభుత్వంపై విమర్శలు

స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో బట్టల షాపులు, గోడౌన్లు ఉన్నాయి. సెల్ ఫోన్ టార్చ్‌లు చూపిస్తూ రక్షించాలని పలువురు వేడుకున్నారు. ఇది అప్పట్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఓ సంస్థ ఉద్యోగాల పేరుతో కొందర్ని అక్కడే ఉంచి ట్రైనింగ్ ఇచ్చింది. వారికి తక్కువ జీతాలు ఇస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుకుంది. ఈ విషయంలో అప్పటి ప్రభుత్వంపై కూడా తీవ్ర విమర్శలు వచ్చాయి. తర్వాత ఆ భవనాన్ని కూల్చేశారు.

## 36 గంటల్లోనే ప్రమాదం

స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో దుర్ఘటన జరిగిన 36 గంటల్లోనే రాజేంద్రనగర్ శాస్త్రీపురంలో మరో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికంగా ఉన్న తుక్కు గోదాంలో జరిగిన ప్రమాదంతో మంటలు చెలరేగాయి. గోదాంలో ఉన్న ప్లాస్టిక్ వస్తువులు కాలిపోయాయి. దట్టమైన పొగ వస్తుండడంతో స్థానకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## నాంపల్లిలో అగ్ని ప్రమాదం- పది మంది మృతి

ఎన్నికల టైంలో నాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. నవంబర్ 13న హైదరాబాద్ నాంపల్లి బజార్‌ఘాట్ లో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో కారు రిపేర్ చేస్తుండగా వచ్చిన నిప్పు రవ్వల కారణంగా ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది మృతి చెందగా, దట్టమైన పొగ అలుముకుని దాదాపు 20 మందికిపైగా ఊపిరాడక అస్వస్థతకు గురయ్యారు. కెమికల్ నిల్వలు వల్లే ప్రమాదం జరిగిందని తేల్చిన పోలీసులు భవన యజమాని రమేశ్ జైస్వాల్ ను అరెస్టు చేశారు. ప్రమాదం సమయంలో 30 డ్రమ్ములు పూర్తిగా కాలిపోగా, మరో 100 డ్రమ్ములను అగ్ని మాపక సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ప్లాస్టిక్ తయారీలో వాడే రసాయనాలు నిల్వ ఉంచడం వల్లే మంటలు ఒక్కసారిగా అంటుకుని వేగంగా వ్యాపించినట్లు చెప్పారు.


సికింద్రాబాద్‌లో.. (ఫైల్‌ఫోటో)

## సికింద్రాబాద్‌లో మరో ప్రమాదం

జులై 9న సికింద్రాబాద్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. ఓ బట్టల దుకాణంలో మంటలు రాజుకున్నాయి. అవి షాప్ మొత్తానికి పాకిపోవడంతో మంటలు పెద్దగా మారాయి. వెంటనే ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. వెంటనే స్పందించిన అగ్ని మాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఓ ఆయుర్వేదిక్ దుకాణం నుంచి మంటలు రేగాయి.


స్వప్నలోక్‌లో.. (ఫైల్‌ఫోటో)

## అగ్ని ప్రమాదాలకు అడ్డాగా సికింద్రాబాద్

సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లోని ఓ ఇంట్లో స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. మే 14 రాత్రి ఈ ఘటన జరగ్గా, ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద నష్టం తప్పింది. ఈ ప్రమాదంలో చెక్క సామగ్రి కాలి బూడిద కాగా, సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఇంటి యజమానిని శ్రీనివాస్‌గా పోలీసులు గుర్తించారు. ఆయన ఓ ప్రముఖ కంపెనీలో డీజీఎంగా పని చేస్తున్నారు. అదే కంపెనీకి సంబంధించిన గవర్నమెంట్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వ్యాపారం కూడా చేస్తున్నారు. అగ్నిప్రమాద సమయంలో ఆయన ఊళ్లో లేరు.

## ఎల్బీనగర్‌లో కారులు దగ్ధం

మే 30న హైదరాబాద్ ఎల్బీ నగర్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఓ టింబర్ డిపోలో మంటలు తీవ్రంగా చెలరేగాయి. ఆ మంటలు పక్కనే ఉన్న ఓ సెకండ్ హ్యాండ్ కార్ల షోరూంకు వ్యాపించాయి. దీంతో అందులో ఉన్న 50కి పైగా కార్లు దగ్ధమయ్యాయి. టింబర్ డిపో, కార్ల గ్యారేజీ పక్కన ఉన్న మల్టీప్లెక్స్, అపార్ట్‌మెంట్‌లకు మంటలు వ్యాపించాయి. దాంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆ ప్రదేశంలో దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. దీని వల్ల కోట్లలో ఆస్తినష్టం జరిగింది.

## అబిడ్స్‌లో సెక్యూరిటీ గార్డు మృతి

25 మార్చిలో హైదరాబాద్ అబిడ్స్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అబిడ్స్‌లోని బొగ్గుల కుంట కామినేని ఆస్పత్రి పక్కనే ఉన్న ఓ కారు మెకానిక్ షెడ్‌లో ఒక్కసారిగా మంటలు చెరేగాయి. పేలుడు కారణంగా మంటలు చెలరేగాయి.

ఈ ప్రమాదంలో ఏడు కార్లు పూర్తిగా కాలిపోయాయని.. కారులో నిద్రిస్తున్న సెక్యూరిటీ గార్డు సంతోష్ సజీవ దహనం అయ్యాడు. ఇలా హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదాలు జరిగాయి. ఇవి కాకుండా చిన్న చిన్న ప్రమాదాలు చాలానే ఉన్నాయి.

# అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు

## - జనవరి 3న విచారణకు రావాలని ఆదేశాలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. వచ్చే నెల 3వ తేదీన తమ ముందు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీలాండరింగ్ జరిగిందని, ఈ వ్యవహారంలో విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే రెండు సార్లు కేజ్రీవాల్ కు సమన్లు జారీ చేసినా స్పందించకపోవడంతో,

6లో ▶

# ‘ప్రజాపాలన’కు శ్రీకారం

## - రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ‘ప్రజా వాణి’ పేరుతో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తుండగా, పరిపాలనను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లి, అక్కడే సమస్యలకు పరిష్కారం చూపేందుకు సిద్ధమైంది. ప్రజాపాలన పేరుతో ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు, పది రోజుల పాటు ప్రజాపాలన పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక యంత్రాంగం, గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించి ప్రజా సమస్యలను

6లో ▶

# టీడీపీ స్ట్రాటజిస్టుగా ప్రశాంత్ కిషోర్

## - ఫుల్ టైమా.? పార్ట్ టైమా.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** దేశంలోనే అత్యంత విజయవంతమైన పొలిటికల్ స్ట్రాటజిస్టుగా పేరు తెచ్చుకున్న ప్రశాంత్ కిషోర్ ఏపీ రాజకీయాల్లో భారీ ట్విస్ట్ ఇచ్చారు. ఇప్పటి వరకూ ఆయన వైఎస్‌ఆర్‌సీపీకి పని చేస్తున్నారని అనుకున్నారు. కానీ అలాంటిదేమీ లేదని తేలిపోయింది. ప్రత్యేక విమానంలో నారా లోకేష్‌తో కలిసి విజయవాడ వచ్చి నేరుగా వెళ్లి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఈ అంశం తెలుగు రాజకీయాల్లో బ్లాస్టింగ్

6లో ▶

# ఆటో, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్‌పై వరాలు

## - రూ. 5 లక్షల “యాక్సిడెంటల్ పాలసీ”



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చిరు ఉద్యోగులపై వరాల జల్లు కురిపించింది. ఎన్నికల ప్రచార సమయంలో వారితో పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సమావేశం అయినప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చుకునే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా- రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ బాయ్స్

6లో ▶

# బద్వేల్‌లో సెంచురీ పరిశ్రమ ప్రారంభం

## - 2,266 మందికి ఉపాధి, వేల రైతులకు లబ్ధి

**కడప (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు రోజుల కడప పర్యటనలో బిజీగా ఉన్నారు. తాడేపల్లి నివాసం నుంచి బయల్దేరిన సీఎం జగన్ కడపకు చేరుకున్నారు. బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరంలో రూ.1,000 కోట్లతో నిర్మించిన సెంచురీ ప్యానల్స్ పరిశ్రమ ను జగన్ ప్రారంభించారు. సెంచురీ పరిశ్రమలోని ఎండీఎఫ్, హెచ్‌పీఎల్ ప్లాంట్లను సీఎం జగన్ శనివారం ప్రారంభించారు. అనంతరం సంస్థ చైర్మన్, సిబ్బందితో కాసేపు మాట్లాడారు. సెంచురీ పరిశ్రమ ద్వారా 2,266 మందికి ప్రత్యక్షంగా ఉపాధితో పాటు 25 వేల రైతు కుటుంబాలకి

6లో ▶



# కేయూలో ర్యాగింగ్ కలకలం

## - హాస్టల్ నుంచి 81 మంది విద్యార్థుల బహిష్కరణ

6లో ▶




# ఏపీ ఓటర్ల జాబితాలో అక్రమాలు

## - టీడీపీ, వైసీపీ పరస్పర ఆరోపణలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్ని దృష్టిలో ఉంచుకుని ఓటర్ల తుది జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల ప్రక్రియ సాగిస్తోంది.

6లో ▶



# వార్షిక ప్రెస్ మీట్ నిర్వహించిన సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి

**-సైబరాబాద్ పరిధిలో పెరిగిన సైబర్ క్రైమ్ కేసులు**

**-డ్రగ్స్ కేసుల్లో ఏరంగానికి సంబంధించిన వారున్నా చర్యలు తప్పవు**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గత ఏడాదితో పోలిస్తే సైబర్ క్రైమ్ కేసులు పెరిగాయని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. గతేడాది కంటే ప్రస్తుతం కేసులు పెరిగాయన్నారు. వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా సీపీ అవినాష్ మహంతి



మీడియాతో మాట్లాడారు. గతేడాది మొత్తంగా 4,850 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 5,342 కేసులు నమోదైనట్లు వెల్లడించారు.ఈ ఏడాది రూ. 232 కోట్ల ఆర్థిక మోసాలు చోటుచేసుకున్నాయని, ఈ ఏడాది 277 డ్రగ్స్ కేసుల్లో 567 మందిని అరెస్టు చేశామని,ఈ ఏడాది రెండు పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేశామన్నారు. రూ. 27.82 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశామని, డ్రగ్స్ సరఫరాదారులతో పాటు విక్రేతలు,వినియోగదారులపై కూడా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.డ్రగ్స్ కేసుల్లో ఏరంగానికి సంబంధించిన వారున్నా చర్యలు తప్పవని హెచ్చరించారు సీపీ అవినాష్ మహంతి. సైబరాబాద్ పరిధిలో ఆర్థిక, స్థిరాస్తి నేరాలు కూడా పెరిగాయని, అయితే ఇటీవల మహిళలపై నేరాలు తగ్గాయని స్పష్టం చేశారు. గతేడాది 2,489 కేసులు రాగా, ప్రస్తుతం 2,356 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అత్యాచారం కేసులు కూడా తగ్గాయని, మోసాలకు సంబంధించి 2022లో 6,276 కేసులు రాగా, ఈ ఏడాది 6,777 కేసులు వచ్చాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలు కూడా పెరిగాయని, హత్య కేసులు 2022లో 93 నమోదు కాగా, ప్రస్తుతం 105 కేసులు నమోదు అయ్యాయని, ఈ ఏడాది 52,124 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్లు స్పష్టం చేశారు.

# మల్కాజిగిరి పార్లమెంట్ పై మంత్రి తుమ్మల సమీక్ష

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పై సమీక్ష సమావేశం,పరిపాలన విభాగం కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,టిపిసిసి ప్రతినిధి మధు యాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల ఇన్చార్జిలు, కోఆర్డినేటర్లతో పాటు ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటమికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చురుగ్గా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించెందుకు ప్రతి నాయకుడు కార్యకర్తలు కష్టపడి పని చేయాలనీ,అన్ని సెగ్మెంట్ లలో ప్రతి ఓటు కీలకమైనది,గత తప్పిదాలను పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా కృషి చేయాలని నియోజకవర్గ ఇంఛార్జిలకు సూచించారు. నియోజకవర్గాలకు ఇన్చార్జిలే బాధ్యతలు తీసుకుని పనిచేయవలసి ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా తెలియపరిచారని వివరించారు. పార్టీకి కట్టుబడి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పార్టీకి వెన్నుపోటు దారుల పట్ల తగిన చర్యలు ఉంటాయి. ఇప్పటికైనా జాగ్రత్తగా పనిచేసి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థిని గెలిపించు కోవాలని కోరారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన పని తీరును మంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లారు.



ఈ సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు బండి రమేష్, పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్, హనుమంత్ రెడ్డి, భూపతి రెడ్డి, ముక్తార్, సత్యం శ్రీరంగం, తదితరులు పాల్గొన్నారు.

**బండి రమేష్ ను కలిసిన ఉప్పు రాము:**

కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ను కలిసిన తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకుడు ఉప్పు రాము మర్యాదపూర్వకంగా కలిసి ఇన్చార్జిగా నియమితులైనందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
అదేవిధంగా బండి రమేష్ ని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో పూర్తి మద్దతు ఉంటుందని తెలుగు తమ్ముళ్లు బండి రమేష్ తో చర్చించినట్లు సమాచారం. ఆయనను కలిసిన వారిలో కొప్పిశెట్టి దినేష్,గంట శ్రీనివాస్ గౌడ్, తూము సంతోష్, గొట్టిముక్కుల వెంకట్, రాఘవేందర్,అనిల్, రామారావు, అచ్చిరెడ్డి, సత్యం, టైలర్ చిన్న, పూర్ణ, భూపాల్ రెడ్డి.

# ఆరోగ్యమే మహాభాగ్యం,

## ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి .

**కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి కమల్ వర్ధన్ రావు.**

**- రంగంపేట సంగయ్యపేట గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర**

**- కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు దృశ్యరూప అవగాహన.**

**- రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంగన్వాడి కేంద్రాల తనిఖీ.**

**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** వికసిత్ భారత్ యాత్ర లో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి కమల్ వర్ధన్ రావు కి జిల్లా కలెక్టర్ రాజర్షి షా గౌరవ పూర్వకంగా ఆహ్వానం పలికారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కింద ఆరోగ్య శాఖ కార్యదర్శి కమల్ వర్ధన్ రావు అన్నారు. శనివారం రంగంపేట సంగయ్య పేట గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు బండి సుజాత రమేష్ మానస శ్రీనివాస్ రెడ్డి ల అధ్యక్షతన నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మారిన ఆహారపు అలవాట్ల కారణంగా ఆరోగ్య సమస్యల తో ప్రజల సతమతం అవుతున్నారన్నారు. ఆరోగ్య సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషణ అభియాన్ కార్యక్రమం ద్వారా గర్భిణీలు బాలింతలు కు పౌష్టికాహారంఅందజేస్తున్నదన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 1632 ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కిసాన్ సమృద్ధి యోజన ద్వారా ప్రతి ఏడాది మూడు విడుదలలో ఒక్కో రైతుకు 6000 ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలు రైతులు విద్యార్థులు ఇలా అన్ని రకాల ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు.ప్రతి పాఠశాలల్లో హెల్త్ క్లబ్ లు ఏర్పాటు చేయాలన్నారు. దానికి మహిళలే ముందుకు రావాలని సూచించారు. ఉజ్వల్ యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు మహిళలకు అందజేస్తున్నట్లు తెలిపారు పది సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వ పథకాల కారణంగా దేశంలో గ్రామస్థాయి నుండి అనేక మార్పులు వచ్చాయన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలతో గ్రామస్థాయిలో అమలవుతున్న వివిధ పథకాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరరంరంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంగన్వాడి కేంద్రాల తనిఖీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేద ప్రజలు వస్తారని అత్యవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు.ప్రతి ఏరియా ఆస్పత్రిలలో గుండెకు సంబంధించిన పరీక్షలు చేయడానికి ఈసీజీ సౌకర్యం ఏర్పాటు చేయాలనిఅన్నారు.ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వికసిత్ భారత్ యాత్ర ఈ నెల 16 ప్రారంభమైనదని వచ్చే నెల 24 జనవరి 2024 వరకు కొనసాగుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలన్నదే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఈ నెల 28నుండి గ్రామ సభలద్వారా రేషన్ కార్డుల దరఖాస్తులుస్వీకరించిబడతాయనితెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రాజేశం డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్, వ్యవసాయ శాఖ ఏడి పుణ్యవతి తహసిల్దార్ గౌస్ మియా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ పుణ్యవతి మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి ఐకెపి డిపిఎమ్ జాన్ కెనడి, ఏపిఎం సుశీల్వ, ఏపీఓ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు




మంథని( ప్రశ్న న్యూస్) మంథని నిలోని కృష్ణవేణి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు శాంటాక్లాస్ వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ రాజేష్ ని ఆహ్వానించారు. వారు క్రీస్తు బోధనలు పిల్లలకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విధ్యార్థినీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలయాజమాన్యం ఆహ్వానించిన పాస్టర్ రాజేష్ ని సన్మానించడం జరిగింది.

# వైకుంఠ ఉత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే లాస్యనందిత

**పాండు రంగస్వామి వైకుంఠ ఏకాదశి వేడుకలు**

**ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ**

**కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లాస్యనందిత**

**ఉత్తరద్వార దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే**



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్ పరిధిలోని పాండురంగస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. వేకువజాము నుంచే స్వామిదర్శనం కోసం భక్తులు బారులు తీరారు.ఎమ్మెల్యే లాస్యనందిత కుటుంబసమేతంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ఉత్తర ద్వారం గుండా పాండురంగ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్యనందిత మాట్లాడుతూ సంవత్సరంలో ఇరవై నాలుగు ఏకాదశులు వస్తాయని, కానీ ముక్కోటి ఏకాదశి కి చాలా ప్రత్యేకత ఉంటుందని మూడు కోట్ల దేవతల స్వామివారి దర్శనానికి విచ్చేస్తారు.దేశంలోఉన్న హిందువులు ఈరోజు శ్రీనివాసుని ఉత్తర దర్శనం కోసం తెల్లవారుజామున నుంచే బారులుతీరారు.గోవిందనామాలతో దేవాలయాలు మారుమోగాయి.అలాగేస్వామివారి దయతో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే లాస్యనందిత ప్రార్థించారు. రాష్ట్రప్రజలంతా సుఖ, సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే లాస్యనందిత మాతృమూర్తి గీత, బీఆర్ఎస్ నాయకురాలు నివేదితతో పాటు ఆలయ ఛైర్మన్ రాజుసింగ్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్,బిఆరెఎస్ సినియర్ నాయకులు మల్లేష్,మాజీ ఛైర్మన్ దాసరి కర్ణకుమార్, సందీప్, భాగ్య, అజయ్ ఆనంద్, విక్రమ్, పనస సంతోష్, వంగల మల్లేశ్, గజ్జెల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలి

**కడారి నాగరాజు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )ఆటో కార్మికుల కు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని,వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉ పాధ్యక్ష లు కడారి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ముట్రాజ్పల్లి,వెంకటాపూర్,రాజిపేట గ్రామాల ఆటో కార్మికుల విస్తృత సమావేశం నిర్వహించి వెంకట్రావు పేట గ్రామ చౌరస్తాలో సీఐటీయూ కార్మిక జండ ఎగురవేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తర్వాత ఆటో కార్మికులు ఉపాది కోల్పోయారని అన్నారు.ఇంటర్ , డిగ్రీ లు చదివి ఎలాంటి ఉద్యోగాలు లేక అప్పులు, లోన్లు తీసుకుని ఆటోలు తీసుకుని జీవనోపాధి కొనసాగిస్తున్నారని అన్నారు.

ఉచిత బస్సు వచ్చాక ఎవరు ఆటోలు ఎక్కడం లేదని దాంతో ఆటో కార్మికుల బతుకులు దివాలా తీస్తుందని అన్నారు.మహిళలకు బస్సు ఉచితం తప్పు పట్టడం లేదని,ఆటో కార్మికుల కు కూడా ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం దే నని ఆయన అన్నారు. ఉపాధి కల్పించి వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షుడు శివ, ఆటో కార్మికులు అశోక్, రాఘవేందర్, లక్ష్మణ గౌడ్, రవి గౌడ్, సత్యనారాయణ, యాదగిరి, సంగమేశ్వర, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్టీసీకి సహకరించండి :ఆర్టీసీ ఎండి సజ్జనార్ విజ్ఞప్తి



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) మహిళలకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మహిళలకు కీలక సూచన చేశారు. తక్కువ దూరం ప్రయాణించే మహిళలు ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ బస్సు ల్లో ప్రయాణిస్తున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం దృష్టి కి వచ్చిందని తెలిపారు. దీనివల్ల దూర ప్రాంత ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని చెప్పారు.తక్కువ దూరం ప్రయాణించే వారు పల్లె వెలుగు బస్సుల్లో ఎక్కి సిబ్బందికి సహకరించాలని ఆర్టీసీ ఎండీ కోరారు. మరోవైపు కొందరు మహిళలు అనుమతించిన స్టేజీల్లో కాకుండా మధ్యలోనే బస్సులను ఆపమని సిబ్బందిపై ఒత్తిడి తెస్తు న్నారని, దీనివల్ల ప్రయాణ సమయం పెరుగుతోందని చెప్పు కొచ్చారు. ఇక నుంచి ఎక్స్ ప్రెస్ బస్సులను అనుమతించిన స్టేజీల్లోనే ఆపడం జరుగు తుందని, దూర ప్రాంత ప్రయాణికులకు ప్రాధాన్యత ఇచ్చి సిబ్బందికి సహక రించాలని మహిళా ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. నాలుగైదు నెలల్లో 2 వేలకుపైగా కొత్త బస్సులు అందుబాటులోకి తీసు కొస్తామని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. అందులో 400 ఎక్స్‌ప్రెస్‌లు, 512 పల్లె వెలుగు, 92 లహరి స్లీపర్ కమ్ సీటర్, 56 ఏసీ రాజధాని బస్సులు ఉన్నట్టు చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాలను హైదరాబాద్ సిటీలో 540, తెలంగాణలో ఇతర ప్రాంతాలకు 500 బస్సు లను వాడకంలోకి తీసు కొస్తామని క్లారిటీ ఇచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన

**పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ మండలం మగ్ధంపూర్ గ్రామానికి చెందిన జక్కుల యాదమ్మ, యాదగిరి భార్యా భర్తలు ఇద్దరు ఐదు నెలల క్రితం తునికి నల్ల పోచమ్మ దర్శనానికి టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో కౌడిపల్లి మండలం అంతరం గేటు వద్ద ఇద్దరు మరణించారు. భార్య భర్తలు ఇద్దరూబిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం చేశారు, నామిని అయిన వారి కొడుకు జక్కుల వంశీ కూతురు జక్కుల మనీషా ఇద్దరికీ రెండు లక్షల చొప్పున రూ.4,00,000/- నాలుగు లక్షల బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరు అయినా చెక్కును శనివారం నాడు మగ్ధంపూర్ గ్రామంలో వారి ఇంటికి వెళ్లి వంశీ, మనీషా కు చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రోడ్ ప్రమాదంలో భార్య భర్తలు ఇద్దరు చనిపోవడం చాలా బాధాకరం అని అన్నారు, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజగౌడ్, మగ్దుంపూర్ గ్రామ సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ రజనీకాంత్, గ్రామ పార్టీ అధ్యక్షులు గిరిధర్ గౌడ్ నాయకులు జయరాం రెడ్డి,కిష్టయ్య,హనుమంత్ రెడ్డి,,యేసు,రాజు,సురేష్ అరవింద్, కృష్ణ రాములు మరియు మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం కార్తీక మాస

# శివదీక్ష విరమణ

**శ్రీశైలం** కార్తీకమాస శివదీక్షా విరమణ కార్యక్రమం ఆదివారం ఉదయం నుండి ప్రారంభం కానున్నది.భక్తుల సౌకర్యార్థం అయిదు రోజుల పాటు ఆదివారం నుంచి గురువారం వరకు పాతాళగంగ మార్గములోని శివదీక్షా శిబిరాలలో దీక్షావిరమణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. నవంబరు 14వ తేదీన శివమండల దీక్షను, డిసెంబరు 3 తేదీన అర్థమండలదీక్షను స్వీకరించిన భక్తులు ఈ దీక్షా విరమణ సమయంలో దీక్షను విరమించవచ్చు. ఈ దీక్షావిరమణను పురస్కరించుకుని ఆదివారం ఉదయం స్వామివారి ఆలయ దక్షిణద్వారం వద్ద శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులను చేయించి విశేష పూజలను నిర్వహిస్తారు. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లను రథవీధిలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఊరేగింపుగా తీసుకొని వెళ్లి శివదీక్ష శిబిరాలలో వేంచేబు చేయించడం జరుగుతుంది. శివదీక్షను స్వీకరించిన భక్తులకు ప్రత్యేక దర్శనము క్యూ లైన్ ద్వారా స్వామివార్ల దర్శనం కల్పించబడుతుంది. అధిక సంఖ్యలో దీక్షావిరమణ చేసే భక్తుల కోసం మూడు వంతులుగా సిబ్బందికి శివదీక్షా శిబిరాలలో ప్రత్యేక విధులను కేటాయించబడ్డాయి. కాగా మన పురాణాలలోను, వ్యవహారిక గాథల్లోనూ ఈ శివదీక్షా ప్రాశస్త్యం ఎంతగానో చెప్పబడింది, చారిత్రకంగా కూడా ఈ శివదీక్షకు ఆధారాలు ఉండటం విశేషం బాదామి చాళుక్య రాజైన రెండవ విక్రమాదిత్యుడు ఆంగ్లశకం 660 సంవత్సరంలో శివమండలదీక్షను స్వీకరించినట్లు గాను మరియు దీక్షను ఇచ్చిన శివగురువు సుదర్శనాచార్యునికి వంగూరు సీమలోని (నేటి మహబూబ్నగర్ జిల్లా) ఇపరుంకల్ అనే గ్రామానికి గురుదక్షిణగా ఇచ్చినట్లుగాను, అలంపూరు మండంలోని అముదాలపాడులో లభించిన విక్రమాదిత్యుని తామ్రశాసనం చెబుతోంది.

# అమ్మను అనాథను చేశారు

## – పోషించలేమంటూ నడిరోడ్డుపైనే వదిలేశారు

**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** అమ్మ.. ఈ సృష్టిలో గొప్ప పదం. తన బిడ్డల ఎదుగుదల కోసం అహర్నిశలు శ్రమించి , నిరంతరం వారి బాగు కోసమే ప్రతీ తల్లి పరితపిస్తుంది. అలాంటి మాతృమూర్తులను కొందరు ప్రబుద్ధులు వృద్ధాప్య దశలో నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. నవ మాసాలు మోసి పురిటి నొప్పులను భరించి తమకు జన్మనిచ్చిన తల్లినే పోషించలేమంటూ అనాథలా వీధుల పాలు చేస్తున్నారు. దీంతో వృద్ధాప్య దశలో మనవలు, మనవరాళ్లు, కుటుంబంతో సంతోషంగా గడపాల్సిన ఎందరో మాతృమూర్తులు బుక్కెడు బువ్వ కోసం ఆర్తిగా ఎదురు చూసే పరిస్థితి నేడు సమాజంలో కనిపిస్తోంది. తాజాగా, కరీంనగర్ జిల్లాలో ఓ 80 ఏళ్ల వృద్ధురాలిని కుమారుడు పట్టించుకోకుండా నడిరోడ్డుపై అలానే వదిలేశాడు.

### - పూర్తి వివరాలివే

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడిపల్ గ్రామానికి చెందిన బొల్లం ఎల్లమ్మకు నలుగురు సంతానం. ఇద్దరు కూతుళు ,, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎల్లమ్మ భర్త వీరమల్లు అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. పెద్ద కొడుకు, చిన్న కుమార్తె కూడా అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. ప్రస్తుతం ఆమెకు చిన్న కుమారుడు బొల్లం సాంబయ్య, పెద్ద కూతురు ఉన్నారు. కాగా, వృద్ధురాలు ఎల్లమ్మ గ్రామంలోని చిన్న కుమారుడు వద్ద కొంత కాలం, పెద్ద కుమారుడి కుటుంబం కొంత కాలం చూసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎల్లమ్మ పెద్ద కుమారుడు రాజయ్య కుటుంబ సభ్యులు మహారాష్ట్రలో నివాసం ఉంటున్నారు. వారి వంతు ప్రకారం ఆమెను చూసుకున్నారు. తమ వంతు ముగిసిన అనంతరం మహారాష్ట్రలో ఉండే పెద్ద కోడలు వృద్ధురాలిని తీసుకొచ్చి చిన్న కుమారుడి ఇంటి వద్ద వదిలేశారు. ఆమెకు తన మరిదితో మాటలు లేకపోవడంతో స్థానికంగా ఉండే పెద్ద మనుషులకు చెప్పేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే, వృద్ధురాలిని చిన్న కుమారుడి కుటుంబ సభ్యులు ఇంట్లోకి తీసుకెళ్లకుండా ఆటోలో పాత ఇంటి సమీపంలో రోడ్డు పక్కన దించేసి వెళ్లిపోయారు.



### - వెల్ఫేర్ కమిటీ ఆరా

రోడ్డు పక్కన ఉన్న వృద్ధురాలి పరిస్థితి చూసి చలించిపోయిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని, పూర్తి విషయం తెలుసుకుని చిన్న కుమారుడు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అయినా, వారు వృద్ధురాలిని ఇంట్లోకి తీసుకెళ్లేందుకు నిరాకరించారు. దీంతో స్థానికులే ఆమెను శిథిలావస్థలో ఉన్న పెద్ద కుమారుడి ఇంట్లో ఉంచారు. రాత్రంతా చీకట్లో ఆమె బిక్కుబిక్కు మంటూ కాలం గడిపినట్లు చెప్పారు. అయితే, రాత్రి చిన్న కుమారుడు తల్లికి భోజనం తెచ్చాడని, ఆ శిథిల ఇంట్లోనే ఉంచి భోజనం పెడతానని అతను చెప్పినట్లు స్థానికులు పేర్కొన్నారు.

80 ఏళ్ల వృద్ధురాలికి ఈ పరిస్థితి రావడం బాధాకరమని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. మరోవైపు, ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లగా, ఉమెన్ వెల్ఫేర్ కమిటీ అధికారులను గ్రామానికి పంపి విచారణకు ఆదేశించారు. అయితే, ప్రస్తుతం వృద్ధురాలిని ఎవరు చూసుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది.

# తెలంగాణలో న్యూ ఇయర్ ఆంక్షలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇంకొద్ది రోజుల్లో 2023వ సంవత్సరం చరిత్రలో కలిసిపోనుంది. కొత్త ఏడాదికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి హైదరాబాద్ సిద్ధపడుతోంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లల్లో పార్టీ హాల్స్ అన్నీ బుక్ అయ్యాయి. ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను జరుపుకోవడానికి నగర యువత సమాయాత్తమౌతోంది. కొత్త ఏడాది వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండటానికి పోలీసు యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడానికి సన్నాహాలు చేపట్టింది. కొత్త ఏడాది వేడుకల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపైనా నిఘా ఉంచింది.ఇందులో భాగంగా–రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, ఫామ్ హౌస్, ఈవెంట్ ఆర్గనైజర్లతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు కీలక ఆదేశాలను జారీ చేశారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్, షీ–టీమ్స్, పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు. అవుట్– డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చడానికీ అనుమతి ఇవ్వట్లేదని సుధీర్ బాబు స్పష్టం చేశారు. పరిమితికి మించి ప్రేక్షకులను అనుమతించకూడదని ఆదేశించారు. మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి షీ–టీమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తారని, నిషేధిత మాదక ద్రవ్యాలను సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామనీ కమిషనర్ హెచ్చరించారు. పబ్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర శివార్లల్లో ఉండే ఫామ్ హౌస్‌లల్లో ఏర్పాటు చేసే సెలబ్రేషన్లన్నీ కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, డ్రగ్స్ వినియోగం గానీ, అసభ్యకరంగా డాన్స్ ప్రోగ్రామ్‌లను నిర్వహించితే కఠిన చర్యలు ఉంటాయని సుధీర్ బాబు తేల్చి చెప్పారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చేవారు, బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు.

# తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల తక్కువ ఉష్ణాగ్రత నమోదు అవుతుంది. గత ఐదేళ్లతో పోలిస్తే ఈసారి అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోద అవుతున్నాయని వాతావరణశాఖ చెబుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజుల క్రితం తుఫాన్ కారణంగా ఉష్ణాగ్రతలు సాధారణంగానే నమోదు అయ్యాయి. ఆ తర్వాత క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. ఉత్తర, ఈశాన్య దిశల నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో చలి తీవ్రత పెరుగుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతుంది. శుక్రవారం కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా గిన్నెదారిలో 6.8 డిగ్రీ అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు అయింది.రంగారెడ్డిలో 7.2, సంగారెడ్డిలో 7.3, సిద్దిపేటలో 8.2, ఆదిలాబాద్‌లో 8.5, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిర్మల్‌లో 8.6, మెదక్‌లో 8.7, వికారాబాద్‌లో 8.9, కామారెడ్డి, సిరిసిల్లలో 9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మెదక్, హన్మకొండలో సాధారణం కంటే 4 డిగ్రీలు తక్కువగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్, నల్లగొండ, రామగుండంలో, అదిలాబాద్ కనిష్ట ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల మేర తక్కువగా, ఇతర ప్రాంతాల్లో 2 డిగ్రీల మేర తక్కువగా నమోదై నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. పడిపోతున్న ఉష్ణోగ్రతలతో వృద్ధులు, చిన్నపిల్లలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. కొందరు న్యూమోనియా, ఇతర శ్వాససంబంధిత జబ్బులబారిన పడుతున్నారు. కరోనా కేసులు కూడా పెరుగుతున్నాయి. వచ్చే రెండు రోజుల్లో కూడా తెలంగాణ



అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. రాత్రి పూట బయటకు తిరుగొద్దని చెబుతున్నారు. అత్యవసర పని ఉంటే చెవులు కవర్ అయ్యే విధంగా క్యాప్ పెట్టుకోవాలని అలాగే స్వెట్టర్ ధరించాలని సూచిస్తున్నారు.

## వాహన టోల్గేట్ కాంట్రాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**బేతంచర్ల** బేతంచర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్ రంగాపురం గ్రామ శివారులో ఉన్న ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశినీ పురస్కరించుకొని మద్దిలేటి స్వామి ఆలయ వాహన టోల్గేట్ కాంట్రాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, వాటర్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి సన్నిధిలో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టదల్చామని అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు

## అవినీతి ఎం ఈ ఓ మొయినుద్దీన్ పైన సమగ్ర విచారణ జరుపండి

### - ఆర్పీ ఎస్ ఎఫ్, ఆర్ యూ ఎస్ ఎఫ్
### - సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరపాలి అని డిమాండ్



**మంత్రాలయం** పట్టణంలో ఎమ్ ఈ ఓ గా విధులు నిర్వహిస్తున్న మొయినుద్దీన్ పై సమగ్ర విచారణ జరపాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ కి ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్ యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం మరియు కోసిగి లో ఎమ్ ఈ ఓ గా విధులు నిర్వహిస్తున్న మొయినుద్దీన్ టీచర్స్ టూరల్ ట్రైనింగ్ నిధులు ను స్వాహా చేశారు అని,అలాగే రెండు మండలాల జగనన్న విద్యా కానుక ట్రాన్స్పోర్ట్ నిధులు రెండు విడతల గా దాదాపు ఆరు లక్షలు పైగా స్వాహా చేసారు, జె వి కే నిధులు పై సి ఆర్ పి లు, హెచ్ ఎమ్ లు అడగగా ఎమ్ ఈ ఓ మొయినుద్దీన్ బెదిరింపులు కు పాల్పడాడు. దీనిపై ఒక టీచర్స్ యూనియన్ వారు జిల్లా విద్యాశాఖ అధికారికి ఆధారాలు ద్వారా ఫిర్యాదు చేయగా దీని పైన డి ఈ ఓ విచారణ కమిటీ గా ఆదోని డిప్యూటీ డి ఈ ఓ ని వేయడం జరిగింది. కానీ డి ఈ ఓ, డిప్యూటీ డి ఈ ఓ మాత్రం ఎం ఈ ఓ మొయినుద్దీన్ కి వత్తాసు పలికే అవకాశం ఉంది, అందువల్ల సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరగాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు చిన్న, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శుభం భన్సల్



**తిరుపతి** తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గా నేటి శనివారం శుభం భన్సల్ జిల్లా కలెక్టరేట్ నందు బాధ్యతలు స్వీకరించారు. 2020 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన వీరు తొలి పోస్టింగ్ రంపచోడవరం సబ్ కలెక్టర్ గా విధులు చేపట్టి పలు రకాల ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువైన తిరుపతి జిల్లాలో జెసి గా పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరుపుటలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పలు రెవెన్యూ అంశాలపై జెసి గారు అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్డిసి శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎఓ జయరాములు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నూతన జెసి కి శుభాకాంక్షలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేడుకగా స్వర్ణరథోత్సవం

**తిరుమల** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం స్వర్ణరథోత్సవం వేడుకగా జరిగింది.శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు రథాన్ని అధిరోహించి నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన స్వర్ణరథాన్ని టీటీడీ మహిళా ఉద్యోగులతో పాటు పలువురు మహిళలు గోవిందనామస్మరణతో, భక్తిశ్రద్ధలతో లాగారు. స్వర్ణరథోత్సవాన్ని గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులు దర్శించుకున్నారు.టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈవో లు సదా భార్గవి, వీరబ్రహ్మం ఇతర అధికారులు పాల్గొన్నారు.



## తెల్లవారుజామునే బారులు తీరిన భక్తులు

**హైదరాబాద్** వైకుంఠ ఏకాదశి సందర్భం గా రాష్ట్రంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతు న్నా యి. ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శిం చుకునేందుకు తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు.

వైకుంఠ ద్వారం గుండా దర్శనమిస్తున్న స్వామివారిని దర్శించు కునేందుకు భక్తులు పోటెత్తారు.వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారు జామునే స్వామివారి దర్శనంకోసం ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు.ఆలయాల్లో భక్తులకు స్వామివారు ఉత్తర ద్వార దర్శనమి స్తున్నారు. స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో ఆలయా లకు తరలివచ్చా రు. ధనుర్మాసం శుక్లపక్షంలో వచ్చే ఏకాదశి రోజున మూడు కోట్ల మంది దేవతలు భూలోకానికి వచ్చి శ్రీమహా విష్ణువును పూజిస్తారని పురాణాలు చెబుతున్నాయి. ఈరోజున ఆలయా ల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకుంటే పుణ్యం వస్తుందని భక్తుల విశ్వాసం.

## గూడూరు కోర్టు సెంటర్ సమీపంలో

# రోడ్డు ప్రమాదం

**– చెన్నూరుకు చెందిన శ్రీను అనే వ్యక్తి మృతి**

**తిరుపతి** గూడూరు రెండవ పట్టణం కోర్ట్ సెంటర్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది..ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో చెన్నూరుకు చెందిన అచ్చి శ్రీను( 35) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు... మృతుడు వృత్తిరీత్యా బేల్దారి పని చేసుకుని జీవనం సాగించేవాడు.. ఉపాధి నిమిత్తం గూడూరు వైపు వస్తుండగా గూడూరు నుండి వెంకటగిరి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది... బస్సుమృతుడి పైకి దూసుకెళ్లడంతో అతని శరీరం ఛిద్రమైంది... మృతుడు వివాహితుడు ,భార్య కుమారుడు ఉన్నారు.. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు...

## రాయలసీమ బలిజ ఆత్మగౌరవ సభను

# విజయవంతం చేయాలి

**నెల్లూరు** రాయలసీమ బలిజ ఆత్మగౌరవ సభను ఈనెల 25న నెల్లూరు నగరంలోని స్థానిక పుర మందిరంలో ఘనంగా నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి బలిజ సంఘీయులు పాల్గొని విజయవంతంచేయాలని బలిజ ఆత్మగౌరవ ప్రతినిధులు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో శనివారం విలేకరుల సమావేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్నందు కాపునాడు, రాయలసీమ బలిజ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, పేద మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు, బలిజ కులస్తులకుప్రతిభా పురస్కారాలు, సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వంగవీటి రంగ వర్ధంతి, మిరియాల వెంకట్రావు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకుముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ, బత్యాల చెంగల్ రాయుడు, ఆమంచి స్వాములు, పసుపులేటిహరి ప్రసాద్, తాతంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా లోని బలిజకుటుంబీకులు సకుటుంబ పరివారంగా విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంపత్ హనుమంతరావు, వెలిశెట్టి శ్రీహరి రాయలు, ఉమ్మడిశెట్టికొండలరావు, హనుమంతు, లక్కాకుల శ్రీనివాసులు, శ్రీధర్, మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పారిశ్రామిక ప్రగతికి

# మైలురాయి.. సెంచురీ పరిశ్రమ

**– రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**
**– మొదటి రోజు జిల్లా పర్యటనలో గోపవరం వద్ద**
**– సెంచురీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమకు ప్రారంభోత్సవం**

**బద్వేలు :** బద్వేలు నియోజకవర్గంలో ఏర్పాటైన సెంచరీ పరిశ్రమ.. జిల్లా పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివర్ణించారు. శనివారం ఉదయం గోపవరం మండల పరిధిలోని ఇండస్ట్రియల్ పార్క్ లో నూతనంగా నిర్మించిన ఓ/రా సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమ ఉత్పత్తి యూనిట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించి,శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం లాంజ్ రూమ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సెంచరీ ఫ్లై కంపెనీకి సంబంధించిన వీడియోను తిలకించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,ఎంపీ అవినాష్ రెడ్డి,బద్వేలు ఎమ్మెల్యే డా. దాసరి సుధ, అడా చైర్మన్ గురుమోహన్,ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ విజయ ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి,సెంచూరీ ప్లై వుడ్ చైర్మెన్ సజ్జన్ బజంకా,మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్,ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కేశన్ బజంకా,ప్రెసిడెంట్ హిమన్షు,వైస్ ప్రెసిడెంట్ తుషార్ పట్నాయక్,ఎక్జిక్యూటివ్ అసిస్టెంట్ అంకిత్ బంటియా అధికారులు...జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు,జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ లు పాల్గొన్నారు.బద్వేలు నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో గోపవరం మండల పరిధిలో ఏర్పాటైన ఇండస్ట్రియల్ పార్కులో.. అన్ని మౌలిక సదుపాయాలతో సహా ఎకరా రూ.15 లక్షల రాయితీ ధరతో ఏపీఐఐసి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 100 ఎకరాల విస్తీర్ణంలో సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమ ఏర్పాటయింది. రూ.956.00 కోట్ల మేర పెట్టుబడితో రూపుదిద్దుకున్న ఈ సీపీఎల్ పరిశ్రమలో.. మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డ్ హై ప్రెజర్ లామినేట్స్ ఉత్పత్తిని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. కాగా చెక్క పలకలు, అలంకరణ సంబంధ వుడ్ షీట్స్ తయారీలో దేశంలోనే ప్రసిద్ధిగాంచిన సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ సంస్థ.. 2266 మందికి పైగా ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా.. ఈ ప్రాంతంలో ఏర్పాటయింది. అంతేకాకుండా స్వలాభం కోసమే కాకుండా బద్వేలు నియోజకవర్గ పరిసర ప్రాంత రైతులకు లబ్ధి చేకూర్చేలా కంపెనీ ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకును.. రైతుల నుండే నేరుగా కొనుగోలు చేస్తోంది. భవిష్య అవసరాల కొరతను తీర్చేందుకు గాను.. ఈ కంపెనీ ద్వారా రానున్న 8 ఏళ్లలో 80,000 ఎకరాల భూమిలో చెట్లను పెంచేందుకు స్థానిక రైతులను ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే.. 1000 మంది రైతులకు సబంధించి 5000 ఎకరాల్లో రాయితీ ధరతో చెట్లను నాటడానికి అవకాశం కల్పించారు.సీపీఎల్ పరిశ్రమకు నీటి అవసరాలకు గాను.. ప్రభుత్వం బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ నుండి 0.07 టీఎంసీల నీటిని కూడా కేటాయించారు. అందుకోసం.. రిజర్వాయర్ నుండి ప్లాంట్ సైట్ వరకు రూ.45 కోట్లతో వాటర్ పైప్ లైన్ కూడా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఏపీ ఐఐసి ద్వారా రూ.19.11 కోట్లు వెచ్చించి 132 కెవి విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో అగ్రోస్ డిస్టిక్ మేనేజర్ విజయకుమార్,ఎస్సి కార్పొరేషన్ ఈడి డా.హెచ్. వెంకట సుబ్బయ్య,ఏపీ ఐఐసి ఈ.ఈ శ్రీనివాస మూర్తి , ఆర్డీవో వెంకట రమణ పాల్గొన్నారు. అలాగే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఆడ చైర్మన్ గురు మోహన్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్లు సాయి కృష్ణ గోపాలస్వామి వైకాపా నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# బాబుతో పీకే భేటీ

**విజయవాడ :** ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఉండవల్లి నివాసంతో చంద్రబాబుతో సమావేశం అయ్యారు. హైదరాబాద్ నుంచి ఒకే విమానంలో లోకేష్, ప్రశాంత్ కిషోర్ వచ్చారు. తర్వాత వారు ఒకే వాహనంలో ఉండవల్లికి వెళ్లారు. ఈ పరిణామం ఒక్క సారిగా ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ప్రశాంత్ కిషోర్ వైసీపీకి స్ట్రాటజిస్ట్. గత ఎన్నికల్లో ఆయన వ్యూహాలతోనే విజయం సాధించామని సీఎం జగన్ నేరుగానే చెప్పారు. ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ నేరుగా పని చేయకపోయినప్పటికీ.., ఐ ప్యాక్ ఇప్పటికీ వైసీపీకి పని చాస్తుంది. ఈ క్రమంలో ప్రశాంత్ కిషోర్ టీడీపీతో టచ్ లోకి వెళ్లడం వైసీపీ వర్గాలను షాక్కు గురి చేస్తోంది. ప్రశాంత్ కిషోర్ విజయవంతమైన వ్యూహకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఆయన చివరి సారిగా బెంగాల్ ఎన్నికలకు మమతా బెనర్జీ కోసం పని చేశారు. ఆ తర్వాత ఆయన స్ట్రాటజిస్టుగా పని చేయలేదు. ఆయన సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ మాత్రం వివిధ పార్టీలకు పని చేస్తోంది. ప్రస్తుతం ఐ ప్యాక్ కు చెందిన రిషి రాజ్ .. వైసీపీకి పని చేస్తున్నారు. వైసీపీ కార్యకలాపాలు పూర్తిగా ఐ ప్యాక్ చేతుల మీదుగానే నడుస్తున్నాయన్న అభిప్రాయం ఆ పార్టీలో వినిపిస్తూ ఉంటుంది. అయితే ఇటీవల ప్రశాంత్ కిషోర్ జగన్ మోహన్ రెడ్డి పాలనా తీరుకు వ్యతిరేకంగా కొన్ని కామెంట్లు చేశారు.వివిధ మీడియా చానళ్ల డిబేట్స్ లో పాల్గొన్నప్పుడు..ఏపీలా అప్పులు చేసి పంచుకుంటూ పోతే దేశం దివాలా తీస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డికి పని చేసి గెలిపించినందుకు తనను ఇప్పుడు విమర్శిస్తున్నారని కూడా ఓ సారి చెప్పారు. అలాంటి వ్యతిరేక వ్యాఖ్యల తర్వాత చంద్రబాబుతో ప్రశాంత్ కిషోర్ భేటీ కావడం సహజంగానే రాజకీయవర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. గత ఏడాది బీఆర్ఎస్ కోసం కొన్నాళ్లు పని చేశారు కానీ.. తర్వాత కేసీఆర్ వద్దనుకున్నారు. టీడీపీకి పని చేయడానికి ప్రశాంత్ కిషోర్ ఆసక్తి కనబరుస్తున్నారని గతంలో జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి.

అయితే దీన్ని ఎవరూ నమ్మలేదు. ఇప్పుడు నేరుగా టీడీపీ హైకమాండ్ తో ప్రశాంత్ కిషోర్ భేటీ కావడం.. సంచలనంగా మారింది. ఇది వైసీపీ క్యాంపునుగ్భ్రాంతికి గురి చేస్తోందని చెప్పవచ్చు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి కూడా ఓ స్ట్రాటజిస్ట్ ఉన్నారు. రాబిన్ శర్మ అనే స్ట్రాటజిస్ట్ నేతృత్వంలోనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన కూడా గతంలో ప్రశాంత్ కిషోర్ కు చెందిన ఐ ప్యాక్ లో పని చేసిన వారే. తర్వాత సొంత సంస్థ పెట్టుకున్నారు. ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ చంద్రబాబుతో భేటీకి కారణం ఏమిటన్నది మాత్రం క్లారిటీ లేదు. టీడీపీ కోసం పని చేస్తారా.. సలహాలిస్తారా అన్నది తేలాల్సి ఉంది

# ఎక్స్‌ప్రెస్ బస్సులు మధ్యలో ఆగవు

**హైదరాబాద్ :** తెలంగాణ కొత్త ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మహా లక్ష్మి' పథకానికి విశేష స్పందన లభిస్తున్న విషయం తెలిసిందే. తెలంగాణ వ్యాప్తంగా మహిళలకు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు సదుపాయాన్ని అందిస్తోంది. ఈ నెల 9వ తేదీ నుంచి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది.ఉచిత బస్సు ప్రయాణాన్ని తెలంగాణ వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున ఉపయోగించుకుంటున్నారు. మునుపెన్నడూ లేని విధంగా మహిళలు పెద్ద ఎత్తున ప్రయాణాలు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే ఉచిత బస్సుల ప్రయాణం విషయంలో కొన్ని సమస్యలు ఎదురువుతున్నట్లు ఆర్టీసీ దృష్టికి వచ్చింది. ఈ విషయమై తాజాగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కీలక ప్రకటన చేశారు. మహిళా ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తూ ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.తక్కువ దూరం ప్రయాణించే మహిళలు సైతం ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఎక్కువగా వెళ్తున్నట్లు యాజమాన్యం దృష్టికి వచ్చిందని సజ్జనార్ తెలిపారు.

దీనివల్ల దూర ప్రాంత ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్నారు. తక్కువ దూరం ప్రయాణించే వారు పల్లె వెలుగు బస్సుల్లో ఎక్కి.. సిబ్బందికి సహకరించాలని సజ్జనార్ కోరారు. అలాగే, కొందరు మహిళలు అనుమతించిన స్టేజీల్లో కాకుండా మధ్యలోనే బస్సులను ఆపమని సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారన్న సజ్జనార్.. దీంతో ప్రయాణ సమయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు.ఇకపై ఎక్స్‌ప్రెస్ బస్సులను కేవలం అనుమతించిన స్టేజీల్లోనే ఆపుతామని ఆయన తేల్చి చెప్పారు. దూర ప్రాంత ప్రయాణికులకు ప్రాధాన్యత ఇచ్చి సిబ్బందికి సహకరించాలని సజ్జనార్ కోరారు. మహా లక్ష్మి పథకం సక్రమంగా అమలు చేయడానికి మహిళలు, చిన్నారులు, ట్రాన్స్‌జెండర్స్ మరింత సహకరించాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు

## కాకతీయ వర్శిటీలో

# ర్యాగింగ్ కలకలం

**వరంగల :** యూనివర్శిటీలు, కాలేజీల్లో ర్యాంగింగ్ నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్నా కొందరు విద్యార్థులు మాత్రం మారడం లేదు. కొత్తగా చేరిన జూనియర్లను సీనియర్లు వేధించడం పరిపాటిగా మారిపోయింది. ర్యాంగింగ్ కు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నప్పటికీ, సీనియర్లు పట్టించుకోవడం లేదు. జూనియర్లను ర్యాగింగ్ పేరుతో ఏడిపిస్తున్నారు. వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో సీనియర్లు రెచ్చిపోయారు. నూతన పరిచయం పేరుతో జూనియర్లను వేధించారు. ర్యాగింగ్ చేసిన 81 సీనియర్లపై హాస్టల్ వార్డెన్, కళాశాల ప్రిన్సిపల్ చర్యలు తీసుకున్నారు. 81 మందిని వారంరోజుల పాటు హాస్టల్ నుంచి బహిష్కరించారు. కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్రలో ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థులందరి హాస్టల్ నుంచి సస్పెండ్ చేయడం తొలిసారి. ర్యాగింగ్ చేసిన విద్యార్థినులందరూ కామర్స్, ఎకనామిక్స్, జువాలజీ విభాగాలకు చెందిన వారే. కొత్తగా చేరిన వారిని పరిచయ క్లాసుల పేరుతో సీనియర్లు వేధింపులకు గురి చేశారు. ఇది కాస్త పెచ్చుమీరడంతో కొందరు బాధితులకు హాస్టల్ వార్డెన్, కళాశాల ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేశారు. పరిచయాల పేరుతో ర్యాగింగ్కు పాల్పడుతున్న పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల వివరాలు ఆరా తీశారు. క్యాంపస్‌లోని హాస్టల్ వార్డెన్, కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు...ర్యాగింగ్కు పాల్పడిన విద్యార్థుల వారి వివరాలు సేకరించారు. క్యాంపస్ లోని అన్ని విభాగాల్లోని సీనియర్లు, జూనియర్లను వేధిస్తున్నట్లు తేలింది. దీంతో ర్యాగింగ్ చేసిన 81 మంది విద్యార్థులను సస్పెండ్ చేశారు యూనివర్శిటీ అధికారులు.వేటు పడ్డ విద్యార్థినులందరూ కామర్స్, ఎకనామిక్స్, జువాలజీ విభాగాలకు చెందిన వారే క్యాంపస్ లోని హాస్టల్స్ కు ఇవాళ్టీ నుంచి క్రిస్మస్ సెలవులు ప్రకటించారు. విద్యార్థులందరూ వెంటనే ఇళ్లకు వెళ్లిపోవాలని హాస్టల్ వార్డెన్ సూచించారు. క్యాంపస్ లో ఎవరు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. ఏ యే విభాగాలు, హాస్టళ్లలో ర్యాగింగ్ చేస్తున్నారో వివరాలు సేకరిస్తున్నారు అధికారులు. సరైన ఆధారాలు లభిస్తే వారినీ సస్పెండ్ చేస్తామని, ఎవర్నీ వదిలిపెట్టేది లేదంటున్నారు. ఒకేసారి ఇంత పెద్దమొత్తంలో యువతులపై సస్పెన్షన్ వేటు పడటం యూనివర్శిటీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటి వరకూ ర్యాగింగ్ విషయాల్లో అబ్బాయిలు ఉండే వారు. కానీ, ఇప్పుడు ర్యాగింగ్కు పాల్పడిన వారిలో అమ్మాయిల పేర్లు రావడం చర్చనీయాంశంగా మారింది. కేయూలో విద్యార్థినులకు వసతి కల్పించడం కోసం ఐదు హాస్టల్స్ ఏర్పాటు చేశారు. పద్మాక్షి ఏ, బీ, సీ, డీ, ఈ అనే బ్లాక్ లు విద్యార్థినుల కోసం కేటాయించారు. వాటిల్లో రెగులర్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు సంబంధించిన దాదాపు 1,800 మంది విద్యార్థినులు హస్టల్ లో ఉంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరి నెలలో వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ దుమారం రేపింది. సీనియర్ల వేధింపుల వల్ల డాక్టర్ ప్రీతి సూసైడ్ చేసుకుంది. ఆ తర్వాత వేధింపులకు పాల్పడిన నిందితుడు సైఫ్ ను పోలీసులు అరెస్ట్ చేసి చర్యలు తీసుకున్నారు. ఈ వ్యవహారం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.

## ఎమ్మెల్యేల కంటే

# వలంటీర్లకే అధికారాలు

**రాజమండ్రి :** రాజకీయాల్లో జగన్‌కు అంత అనుభవం లేదని సీట్లు మార్చే ప్రక్రియ సరి కాదని రాజమండ్రి ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన రాజకీయాల్లో త్యాగాలు చేయడానికి ఎవరూ రారు. సీటు లేదని చెప్పాలంటే దానికి చాలా అనుభవం ఉండాలన్నారు. అటువంటి అనుభవం జగన్ మోహన్ రెడ్డికి ఉందని నేను అనుకోవడం లేదు. టికెట్లు మార్చే ప్రక్రియ సరికాదు. టికెట్లు మార్చకపోతే అక్కడ కేసీఆర్ ఓడిపోయారు.. మార్చితే ఇక్కడ జగన్ గెలుస్తారని అనుకోవడం కూడా సరికాదని ఉండవల్లి అన్నారు. ఏపీలో ఎమ్మెల్యేలకు ఎక్కడా అధికారం లేదు.. అధికారం అంతా జగన్ మోహన్ రెడ్డి, వాలంటీర్ల చేతుల్లో మాత్రమే ఉందని ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. అప్పులు చేసి సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు పంచడం ఎక్కడా చూడలేదని జగన్ మోహన్ రెడ్డి దేశంలోనే గొప్ప ప్రయోగం చేశాని సెటైర్ వేశారు. జవహర్ లాల్ నెహ్రూ అంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అమితమైన అభిమానం. అటువంటి నెహ్రూను విజయసాయి పార్లమెంట్లో తప్పుపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో హిందుత్వం తగ్గుతుందని అనడం వాస్తవం కాదని ఉండవల్లి అన్నారు.జేడీ పార్టీ పెట్టడం ద్వారా సీట్లు సాధించకపోవచ్చు.. కానీ ఓట్లు ఎంత శాతం సంపాదిస్తుంది అనేది రాజకీయ పరిణామాలు మారడానికి అవకాశం ఉందని ఉండవల్లి తెలిపారు. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి నిజాయితీగల పార్టీని నడపడం రాక కాదు, నడపడం వల్ల ప్రయోజనం లే అని విశ్లేషించారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు కలవడం కచ్చితంగా వాళ్లకి బలమే అవుతుందని అన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందని, తెలంగాణ ఎన్నికల ప్రభావం కచ్చితంగా కనపడుతుందని ఉండవల్లి పేర్కొన్నారు. రాజమండ్రిలో విచ్చలవిడిగా భారీ వృక్షాలను నరికేస్తున్నారు.. వెంటనే దాన్ని ఆపాలి. మళ్లీ ఎటువంటి చెట్లు పెంచడం మన వల్ల కాదని అన్నారు.లోక్ సభలో 150 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం సరియైన పద్దతి కాదని ఉండవల్లి అన్నారు. పార్లమెంట్ లో ప్రవేశించిన దుండగుడికి ఆ పాసులు ఇచ్చిన ఎంపీని ఇప్పటిదాకా విచారించలేదు. ఇంత మందిని సస్పెండ్ చేయడం నేనెప్పుడూ చూడలేదని అన్నారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు చక్కగా జరుగుతున్నాయి. అటువంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లేదని ఉండవల్లి అన్నారు.

# ఇవాళ్టికి మారిన స్వేద పత్రం

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ తొమ్మిదన్నరేళ్ల పాలనపై 'స్వేద పత్రం' విడుదల కార్యక్రమం వాయిదా పడింది. 'స్వేద పత్రం' పేరిట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ను శనివారం ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్ వేదికగా ఇస్తామని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. అయితే, పలు కారణాల రీత్యా ఈ కార్యక్రమం ఆదివారంవాయిదా వేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.తెలంగాణ అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం 2 రోజుల పాటు శ్వేతపత్రాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. వీటిపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. వాటికి కౌంటర్ గా 'స్వేద పత్రం' ద్వారా బీఆర్ఎస్ తన వాదన వినిపించేందుకు సిద్ధమైంది. 'తొమ్మిదన్నరేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానం. దేశ చరిత్రలోనే ఓ సువర్ణ అధ్యాయం. పగలూ రాత్రి అనే తేడా లేకుండా, రెక్కల కష్టంతో చెమటోడ్చి నిర్మించిన తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించం. విఫల రాష్ట్రంగా చూపించాలని చూస్తే భరించేది లేదు. దేశంలోనే అగ్రగామి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రమని అవమానిస్తే ఊరుకోం. గణాంకాలతో సహా వాస్తవ తెలంగాణ ముఖ చిత్రాన్ని వివరించేందుకు సిద్ధం. అప్పులు కాదు, తెలంగాణ రాష్ట్రాన్ని సృష్టించిన సంపదను ఆవిష్కరించేందుకు, తెలంగాణ భవన్ వేదికగా, స్వేద పత్రాన్ని ప్రజల ముందు ఉంచనున్నాం.' అంటూ కేటీఆర్ పేర్కొన్నారుమరోవైపు, రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధ్యయనానికి పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఓ కమిటీ వేస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు తమ స్థితిగతులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచిదే అయినా, తమకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని కోరుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్ల సమస్యలు, పరిష్కార మార్గాలు తెలుసుకొనేందుకు కమిటీ వేస్తున్నట్లు కేటీఆర్ వెల్లడించారు.

# యష్ అరెస్ట్...విడుదల

**హైదరాబాద్ :** టీడీపీ ఎన్ఆర్ఐ కార్యకర్త బొద్దులూరి యశస్వి(యష్)ని ఏపీ సీఐడీ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వృత్తి రీత్యా అమెరికాలో ఉంటున్న యశస్వి, అనారోగ్యంతో బాధ పడుతున్న తన తల్లిని పరామర్శించేందుకు రాగా, శంషాబాద్ విమానాశ్రయంలోనే ( చుట్టుముట్టారు. తమ వెంట రావాలని చెప్పగా, తన తల్లికి బాగాలేకపోతే చూసేందుకు వచ్చానని చెప్పినా వినిపించుకోలేదు. ఆయన్ని అదుపులోకి తీసుకుని గుంటూరు సీఐడీ కార్యాలయానికి తరలించారు. వైసీపీ ప్రభుత్వానికి, సీఎం జగన్ కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు ఆయనపై కేసు నమోదు చేశారు. అనంతరం 41ఏ సీఆర్పీసీ కింద నోటీసులిచ్చి విడుదల చేశారు. 2024, జనవరి 11న తిరుపతి సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి రావాలని నోటీసులు జారీ చేశారు. కాగా, సీఐడీ పోలీసుల తీరును టీడీపీ నేతలు ఖండించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రభుత్వంపై మండిపడ్డారు. యష్ పట్ల సీఐడీ తీరు దుర్మార్గమని, అక్రమ అరెస్టులతో ప్రభుత్వం తన వక్ర బుద్ధిని బయటపెడుతోందని విమర్శించారు. యష్ అక్రమ అరెస్టును అమెరికాలోని ఎన్నారైలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని చెప్పారు. గుంటూరు సీఐడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన అరెస్ట్ నిరసిస్తూ ప్రధాన నగరాల్లో నిరసనలకు పిలుపునిచ్చారు.ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్త యశస్విని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదిని హింసించినట్లు యశస్వితో సీఐడీ వ్యవహరించిందని, ఇది చాలా దుర్మార్గమని మండిపడ్డారు. 'ప్రశ్నించే గొంతుకలను నిర్బంధాల ద్వారా వైసీపీ ప్రభుత్వం అణచివేయాలని చూస్తోంది. న్యాయం జరిగే వరకూ విశ్రమించబోం. వైసీపీకి చివరి రోజులు దగ్గర పడ్డాయి.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యష్ అరెస్టుకు సంబంధించిన వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. సీఎం జగన్ సైకోయిజానికి యష్ అరెస్ట్ నిదర్శనమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రభుత్వ తప్పులు, అవినీతిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా.? అని నిలదీశారు. వైసీపీ నియంతృత్వ పోకడలకు మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. భవిష్యత్ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని టీడీపీ నేత అయ్యన్నపాత్రుడు అన్నారు.

# వైకుంఠ శోభ

**నందికొట్కూరు** ముక్కోటి ఏకాదశి సందర్భంగా నందికొట్కూరు మండలం టెన్ బొల్లవరం గ్రామం మధ్యలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబ్ చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనానికి పోటెత్తిన జనం వచ్చారు. గోవింద నామస్మరంతో ఆలయ హోరెత్తించారు. ఆలయ అర్చకులు సోమిశెట్టి లింగేష్, కాలూరు వీరేష్, పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు హరిహర సేవ నిలయం వారు 13 సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా సుమారుగా 5000 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. అలాగే ఈ ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు సహాయ సహకారాలు మరియు లడ్డు ప్రసాదాలను ఈ ఆలయంలో కొనసాగిస్తే బాగుంటుందని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు.

## తలసేమియా చిన్నారులకు

# రెడ్ క్రాస్ మరో జన్మ..

**నెల్లూరు** తలసేమియా జన్యుపరమైన వ్యాధి.. ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తి నిలిచిపోవడంతో తలసేమియా సంభవిస్తుంది. లక్షలాది రూపాయలు వెచ్చిస్తే గాని జరగని వైద్యాన్ని రెడ్ క్రాస్ నెల్లూరు శాఖ ఉచితంగా వందలాది మంది పిల్లలకు అందించి మరో జన్మను ప్రసాదిస్తుంది. నెల్లూరు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఈ వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించారు. తలసేమియా వ్యాధిని గుర్తించడం అనువైనటువంటి దోనర్ను గుర్తించే పరీక్షలు నిర్వహించడం బోన్ మ్యారో వైద్యం చేయించడం సుమారు 25 లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని నిరుపేదలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ బృహత్తర కార్యంలో సహకరిస్తున్న సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా మద్దిలేటి స్వామి కళ్యాణ మహోత్సవం



**బేతంచర్ల** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్.యస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి నరసింహ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ కట్ట వద్ద మద్దిలేటి నరసింహస్వామి, భూదేవి, లక్ష్మీదేవి ల కళ్యాణాన్ని ఆలయ ఈ.వో పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ సీతారామ చంద్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిలేటి స్వామి ఆలయ వేద పండితులు, తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ డి.ఎస్పి శ్రీనివాసరెడ్డి, బేతంచర్ల మండలం తాసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొని కళ్యాణాన్ని కనులారా విందుగా వీక్షించారు. అనంతరం భక్తులకు భోజన సౌకర్యాన్ని కల్పించారు.

## వైకుంఠ ఏకాదశి.. నారాయణుడి

# నామఃస్మరణలతో మార్మోగుతున్న ఆలయాలు

**హైదరాబాద్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. యాదగురిగుట్టలో ఉదయం 6.42 గంటలకు ఉత్తర రాజ గోపురం చెంత నరసింహుడు మహావిష్ణువు రూపంలో దర్శనమిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కుటుంబసభ్యులతో నరసింహస్వామిని దర్శించుకున్నారు. భద్రాచలంలోనూ అధ్యయనోత్సవాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశి వేడుకలను నిర్వహించారు. వైకుంఠ ద్వారం గుండా దర్శనమిస్తున్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున 2.30 గంటల నుంచే స్వామివారి మూల విరాట్లకు మహా క్షీరాభిషేకం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నారు. సంగారెడ్డి వైకుంఠపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన పల్లకి సేవలో మంత్రి దామోదర రాజనర్సింహ దంపతులు పాల్గొన్నారు. సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీశ్‌రావు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. సిరిసిల్లలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా గరుడవాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిస్తున్నారు.

## ధర్మపురిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**జగిత్యాల** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి... శ్రీ ఉగ్ర నరసింహ స్వామి?శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవిరాట్ లకు పంచామృతాలతో అర్చకులు మహాక్షిరాభిషేకం నిర్వహించారు. భక్తులు భారీగా సంఖ్యలో హాజరైయారు. ప్రాతః కాలం 4గంటలకు ఉత్తర ద్వారం ముందు ప్రత్యేక పుష్ప వేదికపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి?శ్రీ వెంకటేశ్వర స్వామి?శ్రీ ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, సప్త హారతులు నిర్వహించారు. శ్రీ మఠం పీఠాధిపతి పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వాములచే వైకుంఠ ద్వార దర్శన ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ప్రారంభం అయింది. .

# సుద్దాలలో రైతు దినోత్సవం

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సుద్దాల శివారులో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరైరైతులతో మహిళ రైతులతో కలిసి నాట్లు వేశారు. కేకును కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ధాన్యాన్ని మనం తింటున్నామని, వాటి వెనుక ఎంత కష్టం దాగుందో స్వయానా రైతుబిడ్డగా తనకు తెలుసని, రైతులందరికీ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప,మహిళా రైతులు బండ మాధవి, విద్యార్థులు ఉన్నారు.

## గాయత్రి లక్ష్మణ్, స్వాతి రాజ్ కుమార్ ఇద్దరు టిఆర్ఎస్ కౌన్సిలర్లు నమ్మక ద్రోహులు

**వికారాబాద్** గాయత్రి లక్ష్మణ్, స్వాతి రాజ్ కుమార్ ఇద్దరు టిఆర్ఎస్ కౌన్సిలర్లు నమ్మక ద్రోహులని టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి గిరీష్ ఆరోపించారు. వారిని ఎవర్ని కూడా పార్టీలో చేర్చుకోకండి. ఎలక్షన్లో మీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యత ఇవ్వండి. టిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ను మోసం చేసారని అన్నారు. ఇద్దరు కౌన్సిలర్లు స్వాతి రాజ్ కుమార్ మరియు గాయత్రి లక్ష్మణ్ టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో వెళ్లడం పై మీడియా

# డిసెంబర్ 27 నుండి మునిసిపల్ కార్మికుల సమ్మె

**– జయప్రదం చేయండి!**

**తాడేపల్లిగూడెం** మునిసిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 27 వ తేదీ నుండి తలపెట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి పోరుమామిళ్ళ సుబ్బారాయుడు పిలుపు ఇచ్చారు.సమ్మె ప్రచారంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.సుబ్బారాయుడు శనివారం వేకువ జామున తాడేపల్లిగూడెం వచ్చారు.
ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు డివిజన్ మస్తరు పాయింట్ల వద్ద జరిగిన కార్మికుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు.సమానపనికి సమానవేతనం, నెలకు 26 వేల కనీస వేతనం , కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయడం, అన్నికేటగరీల కార్మికులకు మెడికల్ అలవెన్స్ చెల్లింపు, సరెండర్ లీవు చెల్లింపు, గ్రాట్యుటీ , పి.ఎఫ్. ఖాతాల క్రమబద్దం వంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జే.ఏ.సి. తరపున సమ్మె నోటీసు ఇచ్చామని, ఇటీవల ఉన్నతాధికారులతో జరిగిన చర్చలలో సమస్యలకు తగిన పరిష్కారం రాలేదని సుబ్బారాయుడు, వివరించారు. అధికారులు గతంలో నోటిమాట హామీలు ఇచ్చినా వాటిని అమలు జరపడం లేదని సుబ్బారాయుడు అన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేరలేదని , మాట తప్పనని చెప్పే జగన్ మునిసిపల్ కార్మికుల విషయంలో మాత్రం మాట తప్పారని సుబ్బారాయుడు అన్నారు. అందుకే సమ్మెకు దిగుతున్నామని స్పష్టం చేశారు.ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ సమస్యలపై కార్మిక ఉద్యోగ సంఘాలు ఇచ్చే వినతులు తీసుకోవడానికి కూడా ముఖ్యమంత్రి ఏనాడూ ముందుకు రాలేదని , సమస్యల పరిష్కారం కోసం సంఘాలతో సంప్రదించే సంప్రదాయాన్ని ఆయన పక్కనబెట్టి, తనకు తోచిన పద్ధతుల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వచ్చారని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులపై ఎంతో ప్రేమ ఒలకబోసిన ముఖ్యమంత్రి వారి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోక పోవడం వల్లనే సమ్మెకు దిగాల్సి వస్తున్నదని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ లిఖిత పూర్వకంగా సర్క్యులర్లు ఇచ్చేవరకు ఉద్యమం కొనసాగుతుందని , సమ్మెను విజయవంతం చేయాలని డి. సోమసుందర్ కోరారు. ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ సాచివేత వైఖరి వల్లనే కార్మికులు పోరాటాలు చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అంగన్ వాడి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## యాష్ అరెస్టును ఖండించిన టీడీపీ నేతలు

**గుంటూరు** అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని పరామర్శించేందుకు అమెరికా నుంచి వచ్చిన తెదేపా ఎన్ఆర్ఐ కార్యకర్త యష్ బొద్దులూరిపై సీఐడీ పోలీసుల దాష్టీకం ఏమిటని టిడిపి నేతలు ప్రశ్నిస్తున్నారు.సీఐడీ పోలీసుల తీరు వైకాపా కార్యకర్తల కంటే దారుణంగా ఉందన్నారు టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర,ఆలపాటి రాజేంద్రప్రసాద్.జగన్ ప్రశ్నించిన ఎన్నారై యశస్వి అక్రమ అరెస్టును ఖండిస్తూ గుంటూరులో తెలుగుదేశం పార్టీ నేతలు మీడియాతో మాట్లాడుతూ ... . వైకాపా ప్రైవేట్ సైన్యంలా సీఐడీ వ్యవహరిస్తోందని విరుచుకుపడ్డారు.

# సయ్యద్ షాబుఖారీ బాబా దర్గాలో అన్యమత ప్రచారం

**– స్వామియే శరణం అయ్యప్ప అంటూ మార్మోగిన ప్రాంగణం**

**విజయవాడ** సయ్యద్ షాబుఖారీ బాబా దర్గాలో అన్యమత ప్రచారం కలకలం రేపింది.దర్గాలో అయ్యప్ప భజన చేయడంపై ముస్లిం మత గురువులు, పెద్దలు, ముస్లింలు ఆగ్రహించారు. మైలవరం నియొజకవర్గం కొండపల్లి గ్రామంలో సుప్రసిద్ధ హజరత్ సయ్యద్ షాబుఖారీ రెహమతుల్ ఆలై సూఫి మహాత్ముల దర్గా వుంది. ఎన్నోదశాబ్దాలుగా బాబా వారి భక్తులు దర్గాకు వెళ్ళి తమ కష్టాలు చెప్పుకుని అల్లహ్ కు దువా చెయ్యాల్సింది గా షాబుఖారీ బాబా వారిని సిఫారసు కోరుకుంటారు. ప్రతి ఏటా ఉరుసు మహ్హాత్సవానికి లక్షలాదిగా భక్తుల హాజరు అవుతుంటారు. ఇందులో అన్ని మతాలవారు వుంటారు, దర్గలో ఇస్లాము సాంప్రదాయాలను మాత్రమె అనుసరిస్తూ బాబావారి భక్తులు పవిత్ర ఖురాన్ పఠనం, సలాం దువా, లంగర్ లను నిర్వహిస్తూ ఉంటారు. దర్గా సమీపంలొ హాజరత్ సయ్యద్ షాబుఖారీ బాబా వారు నిర్మించిన మసీదులో నమాజ్ లు చదువుతారు.మసీదు ప్రాంగణంలో ఉన్న కబ్రిస్థాన్ ఒక భక్తుడు బాబా వారి పేరుతొ లంగరు ఖానా ను ఎర్పాటు చేసి నిత్యాన్నదాన సత్రాన్ని నడుపుతున్నాడు. సయ్యద్ షాబుఖారి పేరు తో అన్నదానం చేస్తుండటంతో స్తొమత గల భక్త మహాశయులు తమకు తొచిన ధన వస్తు సాయాన్ని అందిస్తూ వస్తున్నారు.

ఎవరొ అయ్యప్పస్వాములకు అన్నం పెట్టాడని తెలుసుకున్న నిత్యన్నదాన నిర్వాహకుడు నేనుకూడా అయ్యప్పస్వాములకు సద్ది ఎర్పాటు చేస్తానని ప్రకటించాడు. సర్వమానవ సౌభ్రతుత్వం పేరుతొ పొయినా శుక్రవారం వేల మంది అయ్యప్ప స్వామి దీక్షితీసుకున్న వారికి అన్నదానం చేశాడు. కబ్రిస్థాన్ ప్రాంగణంలో పెద్ద షామియానాలు టేబుల్లు వెసి అన్నదానం చెసాడు. ఐతే మసీదు కు శుక్రవారం నమాజు నిమిత్తం వెళ్ళే నమాజీ లకు దారి లేకుండా మూసేసాడు.. అష్టకష్టాలు పడుతూ నమాజీ లు మసీదు లోకి వెళ్లారు. ఇంకొక ముఖ్య విషయము ఏమిటంటె సద్దితిన్న స్వాములకు పెద్ద ఛాదర్ ఇచ్చి పట్టించి వారితో ప్రాంగణమంతా తిరిగే ప్రదర్శన చేయించాడు.
స్వామియే సేరణం అయ్యప్ప అని ఘంటాపథంగా చెప్పకుంటూ వారు దర్గా ప్రాంగణానికి చప్పట్లు మేళ తాళాలతో దర్గా ప్రాంగణానికి చేరుకున్నారు. దర్గా లొపలి బాగంలో కూడ అయ్యప్పను స్మరిస్తూ భజన నిర్వహించారు. ఈ హఠాత్ పరిణామానికీ ముస్లింలకు ఆగ్రహం కలిగించింది.అన్యమత ప్రచారం విషయమై ప్రభుత్వ, వక్ఫ్ బొర్డు అదికారులు తక్షణం విచారణ జరిపించాలని అన్యమత ప్రచారానికి పాల్పడిన వారిని గుర్తించి చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## వరదయ్య పాళేంలో ఆడుదాం ఆంధ్ర ర్యాలీ

**తిరుపతి** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ ,విద్యార్థులు, వరదయ్యపాలెంలో జడ్పీహైస్కూల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్ మాట్లాడుతూ యువతి యువకులు చదువులతోపాటు క్రీడలు కూడా ఎంతోముఖ్యమని క్రీడల ద్వారా యువతకు ఉత్సాహంతో పాటు మానసిక ధైర్యం శక్తి చేకూర్తాయని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడలు, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ ,బ్యాట్మెంటన్, షటిల్, రింగ్ బాల్ ,కోకో,అంటూ క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు

# మద్యపానం నిషేధించాలి

**విశాఖపట్నం** రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధించి లక్షలాది కుటుంబాల్లో వెలకట్టలేని సంతోషం తెస్తామని వైసీపీ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొంది. కానీ పదవిలోకి వచ్చిన తరువాత ఆ హామీని విస్మరించి ప్రజా జీవితాన్ని ఛిద్రం చేసిందని, వెంటనే మద్యపానాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, అఖిల భారత యువజన సమాఖ్య ప్రతినిధులు సంయుక్తంగా విశాఖలో ఆందోళన చేపట్టారు. మద్యాన్ని జగన్ ప్రభుత్వం ఆదాయ మార్గంగా చూస్తోంది కానీ ప్రజల జీవితాల గురించి పట్టించుకోవటం లేదని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రతినిధి లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికలకు ముందు పాదయాత్రలో జగన్ దశల వారీగా మద్యపానం నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని మహిళా సమాఖ్య ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.మద్యపాన నిషేధం అమలు చేయాలని నినాదాలు చేస్తూ మద్యాన్ని కింద వలకబోశారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన దశల వారీ మద్యపాన నిషేధ హామీ ఏమైందని ప్రశ్నించారు. వీధికో మద్యం షాపు ఉండటం వల్ల రోజువారి కూలీ చేసుకునే మగవాళ్లు ఇంటికి సరిగ్గా డబ్బులు ఇవ్వకుండా మద్యానికి బానిసలు అవుతున్నారని, దీనివల్ల కుటుంబ సభ్యులు సతమతం అవుతున్నారని మహిళలు వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా మద్యపానం నిషేధం అమలు చేయాలని మహిళలు కోరుతున్నారు.

## మహిళా ప్రయాణికులకు విజ్ఞప్తి

**హైదరాబాద్** ఎక్స్ ప్రెస్ బస్సుల్లో తక్కువ దూరం ప్రయాణించే మహిళలు ఎక్కువగా వెళ్తున్నట్లు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి వచ్చింది. దీనివల్ల దూర ప్రాంత ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. తక్కువ దూరం ప్రయాణించే వారు పల్లె వెలుగు బస్సుల్లో ఎక్కి.. సిబ్బందికి సహకరించాలని కోరుతున్నాం. అలాగే, కొందరు మహిళలు అనుమతించిన స్టేజీల్లో కాకుండా మధ్యలోనే బస్సులను ఆపమని సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో ప్రయాణ సమయం పెరుగుతోంది. ఇక నుంచి ఎక్స్ ప్రెస్ బస్సులను అనుమతించిన స్టేజీల్లోనే ఆపడం జరుగుతుంది. దూర ప్రాంత ప్రయాణికులకు ప్రాధాన్యత ఇచ్చి సిబ్బందికి సహకరించాలని టీఎస్ఆర్టీసీ ఎండీ విసి సజ్జనార్ విజ్ఞప్తి చేసారు.

# టీడీపీ ఎన్ఆర్ఐ నేత అరెస్టు

**రంగారెడ్డి** టీడీపీ ఎన్ఆర్ఐ నేత యశ్ బొద్దులూ రిని ఏపీ సీఐడీ పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేశారు. అనా రోగ్యంతో ఉన్న తన తల్లిని చూసేందు కు వచ్చిన ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి మంగ ళగిరిలోని కార్యాలయానికి తరలించా రు. ఆయనపై లుకౌట్ నోటీసులు ఉన్నట్టు తెలుస్తోంది. యశ్ అరెస్ట్ పై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. యశ్ బొద్దులూరిపై ఏపీలో అక్రమ కేసులు నమోదు చేశారని... నిన్న రాత్రి హైదరాబాద్ ఎయిర్ పోర్టులో ఆయ నను అరెస్ట్ చేశారనే విషయం తెలిసి షాక్ కు గురయ్యానని టీడీపీ యువ నేత నారా లోకేశ్ అన్నారు. క్రూరమైన ఈ ప్రభుత్వం అరెస్టులు, నిర్బంధాలతో ప్రశ్నించే గొంతులను అణచివేయాలను కుంటోందని మండిపడ్డారు. ఒక టెర్రరి స్టు మాదిరి ఆయనను అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. యశ్ కి న్యా యం జరిగేంత వరకు విశ్రమించబోమ ని చెప్పారు. వైసీపీకి చివరి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు

# మహిళకు కోవిడ్ పాజిటీవ్

**కాకినాడ :** పెద్దాపురం మండలం కాంద్రకోటలో గ్రామానికి చెందిన మహిళకు కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. సదరు మహిళ అనారోగ్యంగా ఉన్న బంధువులను చూసేందుకు కాకినాడ వెళ్లింది. వారం రోజులుగా కాకినాడలోనే ఉంది. రెండ్రోజుల క్రితం మహిళకు ఆయాసం ఎక్కువగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. కొవిడ్ పాజిటివ్ రావడంతో కాకినాడ జీజీహెచ్ లోని ప్రత్యేక వార్డులో ఉంచి చికత్స అందిస్తున్నారు. వైద్య సిబ్బంది మహిళకు సంబందించిన కాంటాక్ట్స్ పై ఆరా తీస్తున్నారు.

## భక్తులకు సంతృప్తికరంగా

# వైకుంఠ ద్వార దర్శనం

**– టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి**

**– ఉదయం 5.15 గంటల నుండే వైకుంఠ ద్వార సర్వదర్శనం ప్రారంభం**

**– ఈవో ఎవి.ధర్మారెడ్డి**

**తిరుమల :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తులు సంతృప్తికరంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారని, ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేశామని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు.తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట శనివారం ఉదయం ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. భక్తులందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం సందర్భంగా భక్తులందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు.టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ నిర్దేశిత సమయం కంటే 45 నిమిషాలు ముందుగా శనివారం ఉదయం 5.15 గంటల నుండే సర్వదర్శనం ప్రారంభించామని తెలిపారు. ఆ తరువాత స్లాట్ల వారీగా ప్రత్యేక ప్రవేశ దర్శనం, సర్వదర్శనం భక్తులను అనుమతిస్తున్నామని తెలియజేశారు. క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, టీ, కాఫి, పాలు అందిస్తున్నామని చెప్పారు. తిరుపతిలోని కౌంటర్లలో సర్వదర్శనం టోకెన్ల జారీ సజావుగా జరుగుతోందన్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం, సర్వదర్శనం కలిపి రోజుకు దాదాపు 70 వేల మందికి, 10 రోజుల్లో కలిపి దాదాపు 8 లక్షల మందికి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

## శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**తిరుమల** శనివారం తెల్లవారు జామున1:30 నిమిషాలకు శ్రీవారికి విశిష్ట కైంకర్యాల అనంతరం 1:45 నుండి విఐపీలకు దర్శనం కల్పించామని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి వెల్లడించారు. దాదాపు 4 వేల మంది పలు రాష్ట్రాల నుండి వివిధ రంగాల్లో ఉన్న వారు తిరుమల కి రావడం జరిగింది. వాళ్ల కు అందరికీ స్వామి వారి దర్శనం, వైకుంఠ ద్వారాల దర్శనం చేయించడం జరిగింది. సామాన్య భక్తులకు ఇచ్చిన షెడ్యూల్ ముందే ఆలయంలో స్వామి దర్శనం ప్రారంభించాం. ఏ ఒక్క సామాన్య భక్తులకు వైకుంఠంలో ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. వైకుంఠ ద్వారాలు 10 రోజులు తెరిచే ఉంచుతాం. భక్తులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

# సర్వాంగ సుందరంగా వాడపల్లి ఆలయం

కోనసీమ కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం ముక్కోటికి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం గా పేరొందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఉత్తర దార దర్శనానికి దేవస్థానం అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలతో అలంకరించారు. ముక్కోటి సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టినట్లు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సత్యనారాయణ రాజు చెప్పారు.

## భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ క్షేత్రాలు

**నెల్లూరు** నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ మహా విష్ణు వైష్ణవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం తెల్లవారుజాము నుండి భక్తులు క్యూ లైన్లో నిలబడ్డారు. ఉత్తర శ్రీరంగంగా పిలిచే నెల్లూరులోని తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం భక్తులతో పోటెత్తింది.

ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన పెంచలకోన నరసింహకొండ లక్ష్మీనరసింహస్వామిదేవస్థానంలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. కావలి విష్ణాలయంలో రాజ్యసభ సభ్యుల బీద మస్తాన్ రావు శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శ్రీమహావిష్ణువు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.అర్ధరాత్రి నుండి విష్ణాలయం క్యూ లైన్ లో భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# చిల్లకూరు కోట క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం

**అయ్యప్ప స్వాములకు గాయాలు**



**తిరుపతి** తిరుపతి జిల్లా గూడూరు చిల్లకూరు మండలం కోట క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒంగోలు నుంచి శబరిమలై వెళ్లే సమయంలో చిల్లకూరు కోట క్రాస్ రోడ్ వద్ద ఇసుక లారీనీ బస్సు వెనకనుండి డి కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. 108 సిబ్బంది వారిని గూడూరు ప్రభుత్వాసులకు తరలించారు. ఇందులో స్వాములు లకు 30 మంది దాకా గాయాలైనట్టు తెలియజేశారు అంతేకాకుండావీరిలో డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయని తలకు బాగా గాయమైందని అతనిని నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలిస్తున్నట్టు తెలియజేశారు. అందరూ ఒంగోలు ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు.

## లంచం అడిగాడని ఆత్మహత్యయత్నం

**నవీపేట్** ఇంకుడు గుంతల బిల్లు కోసం రూ.లక్ష లంచం అడుగుతున్నడని,ఇవ్వననీదుకు 3 సంవత్సరాలుగా ఇబ్బందూలకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తూ ఓ కాంట్రాక్టర్ తన కుటుంబంతో కలిసి పురుగుల మందుతాగి ఆత్మహత్యయత్ననికి పాల్పడ్డడు. ఈ ఘటన నవీపేట్ మండల్ కేంద్రంలో చోటు చేసుకుంది. కోస్లీ గ్రామ పరిధిలో 160 ఇంకుడు గుంతలను 2020-21లో కాంట్రాక్టర్ శైలెందర్ నిర్మించగ. వాటి బిల్లులకోసం ఏపివో రూ. లక్ష డిమాండ్ చేశారని ఆరోపించారు.

# దేవరాజు గట్టు వద్దరోడ్డు ప్రమాదం

**– బాధిత కుటుంబాలను పరామర్శించిన టిడిపి ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు**

**ఒంగోలు** పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు వద్ద నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలను మార్కాపురం కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురిలో సందర్శించి వారి కుటుంబ సభ్యులనుయర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరామర్శించారు. . వారికి ధైర్యం కల్పించి, వారి కుటుంబ సభ్యులకు టిడిపి తరపున అండగా ఉంటామని తెలిపారు. ఈ ప్రమాదంలోఆరుగురు మృతి చెందగా త్రిపురాంతకం మండలం దూపాడుకు చెందిన అన్నదమ్ములు ఎనిబెర అభిషేక్, రత్నతేజ, గంటవానిపల్లెకు చెందిన ఉప్పలపాటి దానియేలు మృతి చెందారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి

**హైదరాబాద్** కొత్తపేటలోని ప్రముఖ అష్టలక్ష్మి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అష్టలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి తెల్లవారుజామునుంచే బారులు తీరిన భక్తులు. దేవాలయాన్నిపూలమాలలతో ప్రత్యేక అలంకరణతో వైవిధ్యంగా అందంగా అలంకరించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని చర్యలు తీసుకున్నారు. ఎంతోప్రాచీన దేవాలయమని , ఇక్కడ అమ్మవారికి స్వామివారి కి ఎంతో భక్తిశ్రద్ధలతో మొక్కు కున్న భక్తులు వారు కోరిన కోర్కెలు తీర్చే అష్టలక్ష్మీ దేవాలయం అని ఆలయ అర్చకులు తెలిపారు.

## రామాయంపేట పట్టణంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు

**మెదక్** మెదక్ జిల్లా రామాయంపేట లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారిని ఉత్తర ద్వారముగుండా దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను పురవీధుల గుండా మేళతాళాలతో భజనలతో ఊరేగింపు చేసిభక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు మరియు రామాయంపేట చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలోభక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తిరుమలలో బంగారు రథోత్సవం

**తిరుమల** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి సన్నిదిలో బంగారు రథోత్సవం జరుగుతుంది. తిరుమల లో భక్తుల రద్దీ విపరీతంగా కొనసాగుతుంది. టీటీడీ ఎన్ని ఏర్పాట్లు చేసినా... భక్తుల ఊహించనిస్థాయిలో తిరుమల కొండకు వెళ్లారు. బంగారు రథోత్సవం ఊరేగింపు ప్రారంభం అయ్యింది.

# సీట్ల మార్పు చాలా కష్టం

**– ఉండవల్లి**

**అమరావతి** ఎమ్మెల్యే సీట్ల మార్పుపై సీఎం జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరించాలని మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ సీఎం జగన్ కు సూచించారు. శనివారం అయన మీడియాతో మాట్లాడారు. టికెట్లు మార్చడంచాలా కష్టమైన పని. సీఎం చేయాలని సోనియాను అడిగినప్పుడు జగన్కు ఎదురైన ఫీలింగే ఎమ్మెల్యేల్లోనూ ఉంది. సీట్ల మార్పుతోనే గెలుపు అంటే ఏమీ చెప్పలేమని ఉండవల్లి వ్యాఖ్యానించారు.

## మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**మదనపల్లి** మహిళ హత్య కేసులో నిందితున్ని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. మదనపల్లి తాలూకా సీఐ ఎన్. శేఖర్ మీడియాకు తెలిపిన వివరాలు.. మదనపల్లి సిటిఎం రోడ్డు తట్టివారిపల్లె చెరువుకట్ట వద్ద ఈ నెల13న గుర్తు తెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉన్న మృతదేహం లభ్యమైందన్నారు.

వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరంమృతదేహానికి స్పాట్ పిఎం నిర్వహించి అనుమానస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. దర్యాప్తులో భాగంగా మృతురాలు నిమ్మనపల్లి మండలం తవళం పంచాయతీ ముతకనబండకు చెందిన సుబ్రహ్మణ్యం భార్య కత్తి భూదేవి(44) భర్త చనిపోవడంతో ఊరు వదిలి మదనపల్లికి వచ్చి గుజిరి వేరు కొంటుండేదన్నారు. ఈ క్రమంలో కురబలకోట మండలం, తెట్టు పంచాయతీదొమ్మన్న బావికి చెందిన ఎనమల శ్రీనివాసులు(36) మదనపల్లిలో గుజిరి వేరు కొంటుండగా భూదేవి పరిచయం కావడంతో ఇద్దరు సహజీవనం చేసేవారన్నారు. ఈ క్రమంలో శ్రీనివాసులును కాదనిమరొకరితో భూదేవి మాట్లాడటం జీర్ణించు కోలేక స్థానిక తట్టివారిపల్లి చెరువు వద్దకు 15 రోజుల క్రితం తీసుకెళ్లి మరొకరితో మాట్లాడుతున్న విషయాన్ని నిలదీయడంతో ఇద్దరు గొడవపడి పరస్పర దాడులుచేసుకున్నారని పోలీసులు చెప్పారు. దీంతో శ్రీనివాసులు భూదేవిని బండరాయితో తలపై కొట్టి హత్య చేసి చేసి పారిపోయాడు.
సంఘటన స్థలం లభించిన ఆధారాలతో పలుచోట్ల విచారించడంతో నితిన్ఆచూకీ అన్నారు ప్రకారం 22వ తారీకు మదనపల్లిలో నిందితుడు శ్రీనివాసులు పట్టుకుని విచారించగా భూదేవిని హత్య చేసినట్లు నేరం అంగీకరించడంతో మృతురాలు ఎస్సీ కావడంతో హత్య కేసుతోపాటుఅట్రాసిటీ కేసు డిఎస్పీ నమోదు డిఎస్పీ సుధాకర్ నిందితున్ని అరెస్ట్ చేసినట్లు సీఐ శేఖర్ తెలిపారు.

ప్రజాప్రశ్న



# అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు

తాజాగా మూడోసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శుక్రవారం కేజ్రీవాల్ కు నోటీసులు ఇచ్చింది.

## విపాసన ధ్యాన కోర్సుకు వెళ్లిన కేజ్రీవాల్

నోటీసులు రావడానికి ముందే ధ్యాన శిక్షణకు గుర్తుతెలియని ప్రాంతానికి వెళ్లిపోయారు. షెడ్యూల్ ప్రకారమే విపాసన ధ్యాన కోర్సుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. రాజకీయ ప్రత్యర్థుల గొంతు నొక్కేందుకు తనకు సమన్లు జారీ చేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. నిజాయతీతో పారదర్శకంగా జీవిస్తున్నానన్న కేజ్రీవాల్, తన జీవితంలో దాచడానికి ఏమీ లేదని స్పష్టం చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తొలుత నవంబరు 2వ తేదీన విచారణకు హజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. మధ్యప్రదేశ్ ఎన్నికలు ప్రచారం ఉండటంతో విచారణకు హాజరుకాలేదు. దీంతో ఈడీ డిసెంబరు 21న రెండోసారి సమన్లు ఇచ్చినా వెళ్లలేదు. ఇప్పుడు మూడోసారి నోటీసులు ఇచ్చింది. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌ను ఇప్పటికే సీబీఐ 9గంటల పాటు విచారించింది.

## తీవ్రంగా ఖండించిన ఆప్

సీఎం కేజ్రీవాల్కు మరోసారి సమన్లు జారీ చేయడాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించింది. మద్యం కుంభకోణం కేసు ఫేక్, బోగస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. మద్యం కేసుకు సంబంధించి నమోదు చేసిన ఛార్జీషీట్లలో సీఎం కేజ్రీవాల్ పేరును అనేకసార్లు ప్రస్తావించింది ఈడీ. ఈ కేసులో నిందితులు కేజ్రీవాల్తో నిరంతరం టచ్లో ఉన్నారని ఆరోపించింది. ఎక్సైజ్ పాలసీ తయారీ నుంచి అమలు వరకు వివిధ అంశాలపై వీరంతా, ఆప్ అధినేత కేజ్రీవాల్ తో సంప్రదింపులు సాగించారని తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా, ఎంపీ సంజయ్ సింగ్ను అరెస్ట్ చేసింది. మద్యం కుంభకోణంపై సీబీఐ సైతం విచారణ జరుపుతోంది. సమీర్ మహేంద్రు, పి. శరత్ చంద్రారెడ్డి, బినయ్ బాబు, విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి ద్వారా ఈడీ స్టేట్మెంట్లు తీసుకుంది. వాటి ఆధారంగా ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి తనయుడు మాగుంట రాఘవ్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భాగస్వామిగా ఉన్న ఇండో స్పిరిట్స్ సంస్థ 14,05,58,890 బాటిళ్ల మద్యం విక్రయించింది. వాటి ద్వారా. 1,028 కోట్లు సంపాదించినట్లు ఈడీ ఛార్జిషీట్‌లో వెల్లడించింది. ఇండో స్పిరిట్స్‌లోని వాటాను సౌత్ గ్రూప్‌లోని పాత్రదారులైన అరుణ్ పిళ్లై, ప్రేమ్ రాహుల్ అనే బినామీ ప్రతినిధులతో నడిపినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. ఈ కేసుతో సంబంధమున్న 36 మందికి చెందిన 170 మొబైల్ ఫోన్లు ధ్వంసం చేశారని ఈడీ తెలిపింది. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ్ రెడ్డి, శరత్రెడ్డి, కె. కవిత నియంత్రణలో ఉన్న సౌత్ గ్రూప్, 100 కోట్ల ముడుపులను ఆప్ నేతల కోసం విజయ్ నాయర్‌కు ఇచ్చినట్లు పేర్కొంది.

# 'ప్రజాపాలన'కు శ్రీకారం

నేరుగా తెలుసుకోనుంది. వాటిని అక్కడికక్కడే పరిష్కరించేలా కసరత్తు చేస్తోంది. నేడు కలెక్టర్లతో జరిగే సమాశంలో ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. గ్రామ స్థాయిలో విద్య, వైద్యం, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నిర్ణయించినట్లు సమాచారం. జిల్లా అధికారులు గ్రామాలకు వెళ్లి నేరుగా ప్రజలతో మాట్లాడనున్నారు. తొలుత పది రోజుల పాటు గ్రామస్థాయిలో ప్రజాపాలన నిర్వహించనుంది. ఆ తర్వాత అవసరమైతే మరోసారి నిర్వహించడంపై ఆలోచన చేస్తోంది. ఆరు గ్యారెంటీల లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 28 నుంచి దరఖాస్తుల స్వీకరించాలని నిర్ణయించింది. రూ.500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2,500 నగదు బదిలీ, పెన్షన్ల పెంపు, ఇంటి నిర్మాణానికి 5 లక్షల నగదుసాయం, కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులు స్వీకరించనుంది.

## విశేష స్పందనతో

తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సమీక్షలు, సమావేశాలతో బిజీగా ఉంటూనే, ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజా పాలన అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. రోజురోజుకో సరికొత్త కార్యక్రమాల్లో పాలన సాగిస్తూ ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే క్రమంలో ప్రతి మంగళవారం, శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 'ప్రజా వాణి' నిర్వహిస్తున్నారు. ప్రజా భవన్ లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తొలి రోజు నుంచే విశేష స్పందన లభిస్తోంది. భూసమస్యలు, రెండు పడక గదుల ఇళ్లు మంజూరు, నిర్మాణం, వివిధ రకాల పింఛన్లకు సంబంధించిన వినతులే ఎక్కువగా వస్తున్నాయి. మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యల కోసం ప్రజలు వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ ప్రజా భవన్ కు వస్తున్నారు. దీంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అనుగుణంగా 'ప్రజా పాలన'కు శ్రీకారం చుట్టారు.

# టీడీపీ స్ట్రాటజిస్టుగా ప్రశాంత్ కిషోర్

న్యూస్ లాంటిదే.ఇక నుంచి పీకే టీడీపీకి పని చేస్తారా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## టీడీపీకి పని చేస్తున్న షో టైమ్ కన్సల్టెన్సీ రాబిన్ శర్మ టీం

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి షో టైమ్ కన్సల్టింగ్ అనే సంస్థ పని చేస్తోంది. ఈ సంస్థకు రాబిన్ శర్మ నేతృత్వం వహిస్తున్నారు. ఇటీవల వీరి టీంలో శాంతను సింగ్ అనే మరో వ్యక్తి చేరాడు. నిజానికి రాబిన్ శర్మ, శాంతను సింగ్ గతంలో ప్రశాంత్ కిషోర్ తో కలిసి ఐ ప్యాక్ ను ప్రారంచిన టీమ్‌లో సభ్యులు. వీరందరూ కలిసి ఐ ప్యాక్ ను ప్రారంభించి తర్వాత ఎవరి దారి వారు చూసుకున్నారు. దేశంలో మరో కీలక స్ట్రాటజిస్టుగా ఉన్న సునీల్ కనుగోలు కూడా మాజీ ఐప్యాక్ వ్యూహకర్తే. అయితే ప్రశాంత్ కిషోర్ కొంత కాలంగా స్ట్రాటజిస్ట్ వ్యవహారాలకు దూరంగా ఉన్నారు. బీహార్ లో సొంత రాజకీయాలు చేస్తున్నారు. పాదయాత్ర కూడా చేశారు.

## ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి పని చేసేందుకు సిద్ధమయ్యారా.?

తెలంగాణ ఎన్నికలకు ఏడాది ముందు సీఎం కేసీఆర్‌తో ప్రశాంత్ కిషోర్ సమావేశమయ్యారు. ఐ ప్యాక్ తో కలిసి పని చేస్తున్నామని కేసీఆర్ ప్రకటించారు. కానీ కొన్నాళ్ల తర్వాత ఆ బంధం ముగిసిపోయింది. కేసీఆర్ వద్దనుకున్నారు. ఆ తర్వాత ప్రశాంత్ కిషోర్ బీహార్ లో పాదయాత్ర చేశారు. మధ్యలో నిలిపివేశారు. ఇటీవల పలు టీవీ చానల్స్ డిబేట్స్ లో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తూ వస్తున్నారు. దేశంలో మరే ప్రభుత్వం చేయని విధంగా అప్పులు చేసి డబ్బులు పంచుతున్నారని ఇలా చేయడం వల్ల దివాలా స్థితికి చేరుతుందని ఓ సారి వ్యాఖ్యానించారు. వైసీపీ కోసం పని చేసినందున ఇప్పుడు చాలా మంది తనను విమర్శిస్తున్నారని మరోసారి కామెంట్ చేశారు. ఇలా వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో జాతీయ మీడియాలో టీడీపీకి స్ట్రాటజిస్టుగా ప్రశాంత్ కిషోర్ రాబోతున్నారన్న ప్రచారం జరిగింది. అది ఇప్పుడు నిజయమయింది.

## పూర్తి స్థాయి స్ట్రాటజిస్టుగా పని చేస్తారా.?

## రాబిన్ శర్మ టీంకు సలహాలిస్తారా.?

నేరుగా చంద్రబాబుతో సమావేశం కావడంతో ప్రశాంత్ కిషోర్ ఇక టీడీపీతో కలిసి పని చేస్తారని అనుకోవచ్చు. అయితే నేరుగా పని చేస్తారా లేకపోతే సలహాదారుగా ఉంటారా అన్నది మాత్రం స్పష్టత లేదు. ప్రశాంత్ కిషోర్ గతంలో తాను స్ట్రాటజిస్టుగా పని చేయడం మానేశానని ప్రకటించారు. అందుకే ఇప్పుడు ఫుల్ టైం స్ట్రాటజిస్టుగా టీడీపీకి పని చేస్తారా లేకపోతే రాబిన్ శర్మ టీంకు సలహాదారుగా ఉంటారా అన్నది స్పష్టత రావాల్సి ఉంది. ఈ బృందం చర్చల తర్వాత టీడీపీ నుంచి సంకేతాలు వచ్చే అవకాశం ఉంది. అయితే ఇదంతా పార్టీ అంతర్గత వ్యవహారం కాబట్టి అధికారిక ప్రకటన చేసే చాన్స్ ఉండదని భావిస్తున్నారు.

# ఆటో, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్‌పై వరాలు

కోసం ప్రత్యేకంగా అయిదు లక్షల రూపాయల వరకు చికిత్స అందజేసేలా ప్రత్యేకంగా ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రవేశ పెడతామని అన్నారు. అలాగే- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తామని చెప్పారు.నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ సిబ్బంది, ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకోవడానికి నిర్వహించిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. సామాజిక రక్షణ కల్పించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. అసంఘటిత కార్మికుల ఉపాధి, సామాజిక భద్రతకు చర్యలు తీసుకుంటామని, దీనికోసం రాజస్థాన్ ప్రభుత్వం రూపొందించిన చట్టాన్ని అధ్యయనం చేసి, వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సభలో ప్రవేశపెడతామని హామీ చెప్పారు. ప్రైవేటు సంస్థలు లాభాపేక్ష మాత్రమే కాకుండా.. కార్మికులు, ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. గివ్ అండ్ టేక్ పాలసీని పాటించని ఎంత పెద్ద సంస్థలపైన అయినా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని తేల్చి చెప్పారు. కొద్దిరోజుల కిందట స్విగ్గి డెలివరీ బాయ్ కుక్క తరిమితే భవనంపై నుంచి పడి మృతి చెందిన ఉదంతాన్ని రేవంత్ గుర్తు చేశారు.ఆ ఉద్యోగి కుటుంబానికి గత ప్రభుత్వం ఏదైనా సాయం చేస్తుందని ఎదురు చూశానని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఎలాంటి సహాయం అందజేయలేదని అన్నారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు ప్రభుత్వాలు మానవత్వంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందుకే ఆ కుటుంబం వివరాలు సేకరించి సీఎం సహాయనిధి నుంచి ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలను అందించాలని అధికారులకు ఆదేశాలు ఇస్తున్నానని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించే ప్రజాపాలన గ్రామసభలలో దరఖాస్తుల ద్వారా వివరాలు అందించాలని క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్ లు, ఆటో డ్రైవర్లకు సూచించారు. డిజిటల్, మాన్యువల్ ఇలా ఏ రూపంలోనైనా దరఖాస్తులు ఇవ్వొచ్చని, ప్రతీ నాలుగు నెలలకోసారి గ్రామ సభలు నిర్వహిస్తామని, ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను అన్నింటినీ పరిష్కరిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఏపీ ఓటర్ల జాబితాలో అక్రమాలు

దీంతో పాటు రెండు రోజులుగా రాష్ట్రంలో ఈసీ అధికారులు పర్యటించడంతో పాటు అధికారులు, రాజకీయ పార్టీలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో సాధ్యమైనంత పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఈసీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు అధికార వైసీపీ, విపక్ష టీడీపీ నేతలు పరస్పరం ఫిర్యాదులతో హోరెత్తిస్తున్నారు. ఓటర్ల జాబితాల్లో నకిలీ ఓట్లు, ఓట్ల తొలగింపు, తెలంగాణ-ఏపీలో ఓట్లు కలిగి ఉండటం వంటి ఫిర్యాదుల్ని ఈసీ ముందు ఇరు పార్టీలు ఉంచుతున్నాయి. ఈ నేపథ్యంలో వీటిపై తగు చర్యలు తీసుకుంటామని ఈసీ అధికారులు వారికి హామీ ఇచ్చి పంపుతున్నారు. శనివారం కూడా ఈ ఫిర్యాదుల పరంపర కొనసాగింది. గంపగుత్తగా ఫామ్ 7 దరఖాస్తులు ఇవ్వడం, ఒకే వ్యక్తి 100 ఓట్ల తొలగింపుకు దరఖాస్తులు చేయడంపై ఈసీకి ఫిర్యాదు చేసినట్లు టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర తెలిపారు. చంద్రగిరి, పర్చూరు, కాకినాడ, వినుకొండ లాంటి 7 నియోజకవర్గాల్లో కేంద్ర ఎన్నికల బృందం పర్యటించాలని కోరామన్నారు. ఏపీకి జగనన్న ఎందుకు కావాలి ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తున్నారని కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొనని బీఎల్వోలకు మెమోలు ఇచ్చిన విషయం కూడా తెలిపారు. అధికారులు కులసంఘాల మీటింగ్ లకు వెళ్తున్న అంశంపైనా ఫిర్యాదు చేశామన్నారు. మరోవైపు టీడీపీ-జనసేన కలిసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వైసీపీ ఫిర్యాదు చేసినట్లు మాజీ మంత్రి పేర్నినాని తెలిపారు. మేనిఫెస్టో రూపంలో కాకుండా వ్యక్తిగతంగా ఇంటింటికెళ్లి ప్రలోభాలకు గురి చేస్తుందని ఫిర్యాదు చేశారు.తెలంగాణ లో ఉన్న ఓటర్లు ఇక్కడ కూడా ఓటు కలిగి ఉండటాన్ని పరిశీలించాలని కోరామన్నారు. తెలంగాణ లో ఓటు ఉండగా ఏపీలో ఓటు నమోదు చేసుకుంటున్న విషయాన్ని ఈసీఐ దృష్టికి తీసుకెళ్ళామన్నారు.టీడీపీకి చెందిన కోనేరు సురేష్ అనే వ్యక్తి దురుద్దేశంతో తప్పుడు ఫిర్యాదులు ఇస్తున్నారని పేర్ని తెలిపారు. ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయకూడదనే ఉద్దేశంతో తప్పుడు ఫిర్యాదులు ఇస్తున్నారన్నారు. కోనేరు సురేష్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. టీడీపీకి చెందిన మై పార్టీ డాష్ బోర్డులో ఓటర్ల వ్యక్తిగత సమాచారం అంతా ఉంటుందని,టీడీపీ మేనిఫెస్టో ప్రచారం తో చంద్రబాబు సంతకం తో లెటర్లు ఇస్తున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని పేర్ని తెలిపారు.

# కేయూలో ర్యాగింగ్ కలకలం

వరంగల్ (ప్రశ్న న్యూస్) యూనివర్శిటీలు, కాలేజీల్లో ర్యాగింగ్ నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్నా కొందరు విద్యార్థులు మాత్రం మారడం లేదు. కొత్తగా చేరిన జూనియర్లను సీనియర్లు వేధించడం పరిపాటిగా మారిపోయింది. ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నప్పటికీ, సీనియర్లు పట్టించుకోవడం లేదు. జూనియర్లను ర్యాగింగ్ పేరుతో ఏడిపిస్తున్నారు. వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో సీనియర్లు రెచ్చిపోయారు. నూతన పరిచయం పేరుతో జూనియర్లను వేధించారు. ర్యాగింగ్ చేసిన 81 సీనియర్లపై హాస్టల్ వార్డెన్, కళాశాల ప్రిన్సిపల్ చర్యలు తీసుకున్నారు. 81 మందిని వారంరోజుల పాటు హాస్టల్ నుంచి బహిష్కరించారు. కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్రలో ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థులందరి హాస్టల్ నుంచి సస్పెండ్ చేయడం తొలిసారి. ర్యాగింగ్ చేసిన విద్యార్థినులందరూ కామర్స్, ఎకనామిక్స్, జువాలజీ విభాగాలకు చెందిన వారే.

## పరిచయ క్లాసుల పేరుతో వేధింపులు

కొత్తగా చేరిన వారిని పరిచయ క్లాసుల పేరుతో సీనియర్లు వేధింపులకు గురి చేశారు. ఇది కాస్త పెచ్చుమీరడంతో కొందరు బాధితులకు హాస్టల్ వార్డెన్, కళాశాల ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేశారు. పరిచయాల పేరుతో ర్యాగింగ్‌కు పాల్పడుతున్న పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల వివరాలు ఆరా తీశారు. క్యాంపస్‌లోని హాస్టల్ వార్డెన్, కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు...ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థుల వారి వివరాలు సేకరించారు. క్యాంపస్ లోని అన్ని విభాగాల్లోని సీనియర్లు, జూనియర్లను వేధిస్తున్నట్లు తేలింది. దీంతో ర్యాగింగ్ చేసిన 81 మంది విద్యార్థులను సస్పెండ్ చేశారు యూనివర్శిటీ అధికారులు.

## అంతా ఆ మూడు విభాగాల విద్యార్థినులే

వేటు పడ్డ విద్యార్థినులందరూ కామర్స్, ఎకనామిక్స్, జువాలజీ విభాగాలకు చెందిన వారే క్యాంపస్ లోని హాస్టల్స్ కు ఇవాళ్టీ నుంచి క్రిస్మస్ సెలవులు ప్రకటించారు. విద్యార్థులందరూ వెంటనే ఇళ్లకు వెళ్లిపోవాలని హాస్టల్ వార్డెన్ సూచించారు. క్యాంపస్ లో ఎవరు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. ఏ యే విభాగాలు, హాస్టళ్లలో ర్యాగింగ్ చేస్తున్నారో వివరాలు సేకరిస్తున్నారు అధికారులు. సరైన ఆధారాలు లభిస్తే వారినీ సస్పెండ్ చేస్తామని, ఎవర్నీ వదిలిపెట్టేది లేదంటున్నారు. ఒకేసారి ఇంత పెద్దమొత్తంలో యువతులపై సస్పెన్షన్ వేటు పడటం యూనివర్శిటీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటి వరకూ ర్యాగింగ్ విషయాల్లో అబ్బాయిలు ఉండే వారు. కానీ, ఇప్పుడు ర్యాగింగ్‌కు పాల్పడిన వారిలో అమ్మాయిల పేర్లు రావడం చర్చనీయాంశంగా మారింది.

## గతేడాది ప్రీతి ఆత్మహత్య

కేయూలో విద్యార్థినులకు వసతి కల్పించడం కోసం ఐదు హాస్టల్స్ ఏర్పాటు చేశారు. పద్మాక్షి ఏ, బీ, సీ, డీ, ఈ అనే బ్లాక్ లు విద్యార్థినుల కోసం కేటాయించారు. వాటిల్లో రెగులర్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు సంబంధించిన దాదాపు 1,800 మంది విద్యార్థినులు హాస్టల్ లో ఉంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరి నెలలో వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ దుమారం రేపింది. సీనియర్ల వేధింపుల వల్ల డాక్టర్ ప్రీతి సూసైడ్ చేసుకుంది. ఆ తర్వాత వేధింపులకు పాల్పడిన నిందితుడు సైఫ్ ను పోలీసులు అరెస్ట్ చేసి చర్యలు తీసుకున్నారు. ఈ వ్యవహారం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.

# బద్వేల్‌లో సెంచురీ పరిశ్రమ ప్రారంభం

లబ్ధి కలగనుంది. 80 వేల ఎకరాల్లో జామాయిల్ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకం ఉంటుంది. ఇప్పటికే సబ్సిడీ ధరకు 50 లక్షల విత్తన మొక్కల పంపిణీ జరుగుతోంది. ఈ యూనిట్ కు అనుబంధంగా నాయుడుపేటలో రీసిన్ తయారీ యూనిట్ ఏర్పాటు అవుతోంది.

## కడప జిల్లాలో బిజీబిజీగా సీఎం జగన్

వైఎస్సార్ కడప జిల్లా పర్యటనలో ఉన్న సీఎం జగన్ కడపలోని రిమ్స్ ప్రాంగణంలో డాక్టర్ వైయస్సార్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని రూ.125 కోట్ల వ్యయంతో 452 పడకలతో నిర్మించారు. అనంతరం డాక్టర్ వైఎస్సార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్‌ను ప్రారంభించారు.

అదే రిమ్స్ ప్రాంగణంలో క్యాన్సర్ కేర్ బ్లాక్‌ను, అనంతరం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సీఎం జగన్ ప్రారంభించారు.అంతేకాదు దివ్యాంగులకు ట్రై స్కూటర్లను పంపిణీ చేశారు సీఎం జగన్మోహన్ రెడ్డి. అనంతరం ఆధునీకరించిన కలెక్టరేట్ భవనాన్ని జగన్ ప్రారంభించారు. ఆపై అంబేద్కర్ సర్కిల్ కు చేరుకున్న చేరుకున్న జగన్ అంబేద్కర్ సర్కిల్ ను ప్రారంభించారు. అనంతరం కడప కోటిరెడ్డి సర్కిల్ చేరుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి కడప కోటిరెడ్డి సర్కిల్ లో గాంధీజీ దండి మార్చ్ విగ్రహాలను ఆవిష్కరించారు.

## నేటి జగన్ షెడ్యూల్..

మూడు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా రెండోరోజు డిసెంబర్ 24న సీఎం వైఎస్ జగన్ ఇడుపులపాయ గెస్ట్‌హౌస్ నుంచి బయల్దేరి వైఎస్సార్ ఘాట్ కు చేరుకుని నివాళులర్పించనున్నారు. అనంతరం ఇడుపులపాయలో జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం సింహాద్రిపురంలో పలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

అటు నుంచి సీఎం జగన్ ఇడుపులపాయ చేరుకుని ఎకో పార్కులో పులివెందుల మండల ప్రజాప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఆదివారం రాత్రికి స్థానిక గెస్ట్‌హౌస్‌లో జగన్ బస చేస్తారు. డిసెంబర్ 25న ఉదయం ఇడుపులపాయ నుంచి పులివెందులకు వెళ్తారు. అక్కడ సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ ప్రార్థనల్లో సీఎం జగన్ పాల్గొని మధ్యాహ్నం తాడేపల్లిలోని తన నివాసానికి చేరుకుంటారు.

# పార్లమెంట్‌నే కాపాడలేని అసమర్థులు

# భారతదేశాన్ని ఎలా కాపాడతారు

**న్యూ ఢిల్లీ :** పార్లమెంట్‌నే కాపాడలేని అసమర్థులు భారతదేశాన్ని ఎలా కాపాడతారని మోదీ ప్రభుత్వాన్ని సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ ఎద్దేవా చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..."భారతదేశ చరిత్రలో ఇంత మంది ఎంపీలను సస్పెండ్ చేసిన ఘటన గతంలో ఎప్పుడూ లేదు.

వారు చేసిన తప్పేంటి? పార్లమెంట్‌పై దాడి ఘటనపై చర్చకు పట్టుబట్టారు. ఒకవేళ ఏదైనా జరిగితే సభ్యులు చనిపోయేవారు కదా? బీజేపీ ఎంపీ పాస్ ఇవ్వడం నిజమా కాదా? పొరపాటున ఏ ఓఎఓ ఎంపీ ఇచ్చి ఉంటే ఏం చేసేవారు? పార్లమెంట్‌నే కాపాడలేని అసమర్థులు భారతదేశాన్ని ఎలా కాపాడతారు? ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందని నా అనుమానం" అని నారాయణ అన్నారు.

# మంత్రివర్గ విస్తరణ కోసం ఎదురు చూపులు

**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ కు ముహూర్తం ఖరారు అయిందా..పార్లిమెంట్ ఎన్నికల లోపే పూర్తి స్థాయి మంత్రివర్గ విస్తరణ ఉండబోతుందా..మంత్రి వర్గ విస్తరణ లో చోటు దక్కే నేతలు ఎవరు ? ఓడిపోయిన నేతలకు క్యాబినెట్ లో అవకాశం కల్పిస్తారా? గ్రేటర్ హైదరాబాద్ లో మంత్రి పదవి ఎవరికి దక్కనుంది??మంత్రి వర్గ కూర్పు పై తెలంగాణ కాంగ్రెస్ లో ఎలాంటి చర్చ జరుగుతుంది.. తెలంగాణ క్యాబినెట్ లో సీఎం తో కలుపుకుని మొత్తం 18 మంది కి అవకాశం ఉంటుంది.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో సీఎం కాకుండా మరో 11 మందికి మంత్రి వర్గంలో చోటు కల్పించారు.ఇంకా 6 మంత్రి పదవులు కాలీగా ఉన్నాయి.అయితే ఉమ్మడి జిల్లా ల వారిగా చూస్తే ఖమ్మం లో 3, నల్లగొండ 2,వరంగల్ 2, మహబూబ్ నగర్ లో సీఎం తో కలుపుకుని 2 ,మెధక్ లో 1 కరీంనగర్ 2 జిల్లా లలకు ఇప్పటి వరకు మంత్రి వర్గంలో చోటు కల్పించారు.. ఇక ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ ,గ్రేటర్ హైదరాబాద్ ,రంగారెడ్డి జిల్లా లకు మంత్రి వర్గంలో చోటు లభించలేదు. పూర్తి స్థాయి క్యాబినెట్ లో ఈ నాలుగు జిల్లాలకు అవకాశం తప్పక కల్పించాల్సి ఉంది.గ్రేటర్ హైదరాబాద్ లో 24 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవలేకపోయింది.ఉమ్మడి రంగారెడ్డి లో వికారాబాద్ ,తాండూరు, పరిగి ,ఇబ్రహీంపట్నం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది.. అయితే వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కు స్పీకర్ పదవి ఇవ్వగా పరిగి ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మధ్య తీవ్రమైన పోటీ వుంది. అయితే సీనియర్ అయిన మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇక నిజామాబాద్ జిల్లాలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాత్రమే సీనియర్..అయితే ఇంకా రెడ్ల కు క్యాబినెట్ లో అవకాశం కల్పిస్తారా..లేక ముస్లిం కోటా లో కామారెడ్డి సొంత నియోజకవర్గం రేవంత్ రెడ్డి కి త్యాగం చేసి, నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిన షబ్బీర్ అలీ కి స్థానం కల్పిస్తారో చూడాలి.. ఉమ్మడి ఆదిలాబాద్ లో ప్రేమ్ సాగర్ రావు ,వివేక్ బ్రదర్స్ ఇద్దరు సీనియర్ నేతలు ఉండగా వెలమ కోటా లో ఇప్పటికే జూపల్లి కృష్ణారావు కు మంత్రి వర్గంలో చోటు కల్పించారు. దీంతో ప్రేమ్ సాగర్ రావు కు అవకాశం ఇస్తారోలేదో చూడాలి.. మరో నేత వివేక్ మాల సామాజిక వర్గం నేత.. అయితే డిప్యూటీ సీఎం భట్టి ,స్పీకర్ గడ్డం ప్రసాద్ మాల సామాజిక వర్గం నేతలు కావడం తో వివేక్ కు అవకాశం కల్పిస్తారా అనేది చూడాలి.. ఇక ఉమ్మడి హైదరాబాద్ లో అయితే కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేలు లేరు కాబట్టి.. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అంజన్ కుమార్ యాదవ్ కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇస్తారనే టాక్ వినిపిస్తోంది. లేదంటే పాత బస్తీలో పార్టీ బలోపేతం పై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే గా ఓడిన మైనార్టీ ఫిరోజ్ ఖాన్ కి మంత్రి వర్గంలో ఖాయం గా కనపడుతుంది . ఇదిలావుంటే నల్గొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం తనకు మంత్రి వర్గంలో స్థానం ఖాయం అని ధీమాతో ఉన్నారు.మరోవైపు ఎమ్మెల్సి జీవన్ రెడ్డి తో పాటు ,మాజీ మంత్రి చిన్నారెడ్డి కూడా తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.ఏది ఏమైనా ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిలా లకు జిల్లా కు ఒక మంత్రి పదవి చొప్పున ఇవ్వాలనేది కాంగ్రెస్ ప్లాన్.. మరో రెండు మంత్రి పదవులు పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డవారికి,మైనారిటీకి ఇవ్వాలని కాంగ్రెస్ ఆలోచిస్తోంది.దీంతో కాంగ్రెస్ కు ఎక్కడ ఎవరు అవసరం అనేదానిపై సమాలోచనలు చేస్తున్నారు.మొత్తానికి ఏది ఏమైనా పార్లిమెంట్ ఎన్నికల లోపు పూర్తి స్థాయి క్యాబినెట్ కూర్పు జరిగే అవకాశం కనిపిస్తోంది.. దీంతో చాలా మంది నేతలు క్యాబినెట్ లో బెర్త్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.. ఆ అదృష్టవంతులు ఎవరో తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే.

# ఐఆర్‌ఆర్ కేసులో హైకోర్టు విచారణ

**హైదరాబాద్ :** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుకు సంబంధించి టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇటీవలే ఈ పిటిషన్ పై విచారణ ముగియగా, శుక్రవారం సీఐడీ, చంద్రబాబు తరఫు న్యాయవాదులు లిఖిత పూర్వక వాదనలు సమర్పించారు. సీఐడీ దాఖలు చేసిన లిఖిత పూర్వక వాదనల్లో టీడీపీ నేత లోకేశ్ పై చేసిన వ్యాఖ్యలను చంద్రబాబు తరపు న్యాయవాదులు ఖండించారు. వీటిని లిఖిత పూర్వకంగా హైకోర్టుకు అందించారు. వీటిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం తాజాగా తీర్పును రిజర్వ్ చేస్తూ ఆదేశాలిచ్చింది.అమరావతి మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇతర రోడ్ల అలైన్ మెంట్ మార్పులు చేసి అక్రమాలకు పాల్పడ్డారని వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదుతో ఏపీ సీఐడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. టీడీపీ అధినేత చంద్రబాబును ఏ1గా చేర్చారు. దీంతో ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది సెప్టెంబరులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. కాగా, ఇదే కేసులో నారా లోకేశ్ కు సీఐడీ 41ఏ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఇటీవల విజయనగరం జిల్లాలో జరిగిన యువగళం సభలో లోకేశ్ నిబంధనలు ఉల్లంఘించారని సీఐడీ, ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఆయన అరెస్టుకు అనుమతించాలని పిటిషన్ వేసింది. చంద్రబాబు కేసులకు సంబంధించి రెడ్ బుక్ పేరుతో దర్యాప్తు అధికారులను లోకేశ్ బెదిరించారని, ఆ ప్రకటనలను సీరియస్ గా పరిగణలోకి తీసుకోవాలని కోర్టును కోరింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుకు సంబంధించి ఇప్పటికే లోకేశ్ పేరును చేర్చగా, గతంలో విచారణ కూడా చేసింది. తాజాగా, హైకోర్టులో సైతం లోకేశ్ వ్యాఖ్యలకు సంబంధించి లిఖిత పూర్వకంగా వివరాలు అందించింది. దీనిపై టీడీపీ తరపు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. లోకేశ్ వ్యాఖ్యలకు, చంద్రబాబు కేసులకు ఎక్కడా సంబంధం లేదన్నారు. లోకేశ్ మీడియాతో మాట్లాడిన సమయంలోనూ ఐఆర్‌ఆర్, హెరిటేజ్ ఫుడ్స్, లింగమనేని గురించి ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. సీఐడీ మెమో తిరస్కరించాలని కోరారు.

# ఏప్రిల్‌లోనే ఏపీ ఎన్నికలు

**విజయవాడ :** కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కసరత్తు మొదలు పెట్టింది. వచ్చే ఏడాది మార్చి లేదా ఏప్రిల్ లో ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతోంది. అందులో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల బృందం విజయవాడ లో పర్యటిస్తోంది. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్‌కుమార్ వ్యాస్, డిప్యూటీ ఎన్నికల కమిషనర్లు ఆర్‌కే గుప్తా, హిర్దేశ్‌కుమార్, అజయ్‌బాదో ఉన్నారు. ఏడుగురు సభ్యుల బృందం...విజయవాడ నోవాటెల్ హోటల్ లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించింది.పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాల్లో అక్రమాలు, అవకతవకలు, లోపాలపై ప్రతిపక్షాలు ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులతో ఆరా తీసింది. ఇవాళ కూడా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డితో పాటు కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సీఈవో, కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల సంఘం అధికారులు ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ఓటర్ల జాబితాలు, ఓట్ల తొలగింపులు, గంపగుత్తగా ఓటర్ల నమోదు వ్యవహారాలపై ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫాం 7 దరఖాస్తులు, జీరో డోర్ నెంబర్లలో వందలాది ఓట్లు, ఓటర్ల జాబితాలో వాలంటీర్ల జోక్యం తదితర ఫిర్యాదులపై ఈసీ బృందాలు పరిశీలన చేసింది.సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు, తనిఖీ కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని కేంద్ర ఎన్నికల బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. సరిహద్దుల్లో నిఘా ఏర్పాటు చేయాలని, పోలీసు, ఎక్సైజ్, అటవీ శాఖలు సంయుక్తంగా తనిఖీ కేంద్రాలు పెట్టాలని సూచించింది. తీరం వెంట గస్తీ పెంచాలన్న కేంద్ర ఎన్నికల బృందం, మద్యం, డబ్బుతగ కట్టడి చేసేందుకు సరిహద్దుల్లో సమన్వయం చేసుకోవాలని ఆదేశించింది. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఘర్షణలు, అల్లర్లు, విధ్వంసాలు, హింసాత్మక ఘటనలు జరిగిన ప్రాంతాలపైనా ఆరా తీసింది. ఈ ఏడాది జనవరి 6 నుంచి ఇప్పటి వరకూ 90 లక్షల క్లెయిములు, అభ్యంతరాలు వచ్చాయి. వీటిలో 89 లక్షలు పరిష్కరించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనా వెల్లడించారు. మిగతా లక్ష దరఖాస్తులను ఈ నెల 26లోగా పరిష్కరిస్తామని చెప్పారు. రెండు మూడు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఉన్నతాధికారుల బదిలీలు, పోస్టింగులపై మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికలతో సంబంధమున్న అధికారులు సొంత జిల్లాలో ఉండకూడదని, దీర్ఘకాలంగా ఒకేచోట ఉన్నవారు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని ఆదేశాలు ఇచ్చింది. మూడేళ్లుగా ఒకే జిల్లాలో ఉన్న వారిని కొనసాగించవద్దని స్పష్టం చేసింది. 2024 జూన్ ఆఖరుకు మూడేళ్లు పూర్తయ్యేవారిని కొనసాగించొద్దని హెచ్చరించింది.

బదిలీలు, పోస్టింగుల విషయంలో అలసత్వం వహించవద్దని హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల సీఈవోలు, సీఎస్‌లకు ఈ ఆదేశాలు జారీ చేసింది. బదిలీలు, పోస్టింగ్‌ల ప్రక్రియను 2024 జనవరి నెలాఖరుకి పూర్తిచేసి, నివేదికను సమర్పించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అదనపు డీజీపీ నుంచి ఎస్సై వరకూ పోలీసుశాఖలో బదిలీలు చేపట్టనున్నారు. అదనపు డీజీపీలు, ఐజీలు, డీఐజీలు, ఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఐలకు ఈ బదిలీలు వర్తించనున్నాయి. ఎక్సైజ్ శాఖలో ఎస్సై, అంతకంటే పై స్థాయి అధికారులకు ఈ నిబంధనలు వర్తించనున్నాయి. జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా ఉప ఎన్నికల అధికారులు, ఆర్‌వోలు, జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్‌కలెక్టర్లు, తహసీల్దార్లు అధికారులకు ఈ బదిలీల నిబంధన వర్తించనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 20నాటికి సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఇరవై రోజుల ముందుగానే ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ కంటే... 20 రోజుల ముందే వచ్చే అవకాశం ఉందని అధికార, విపక్ష నేతలు చెబుతున్నారు. 2019 ఎన్నికల షెడ్యూల్ మార్చి 10వ తేదీన విడుదలైంది. ఈసారి ఫిబ్రవరి 20న విడుదల చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.




## వసూళ్లు రాబట్టలేక
# పోతున్న డంకీ

బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ 'డంకీ' సినిమాతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చాడు ఈ కింగ్ ఖాన్. స్టార్ డైరెక్టర్ రాజ్ కుమార్ హిరాణి దర్శకత్వంలో షారుఖ్ నటించిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా తొలి రోజు కలెక్షన్లు చూసుకుంటే.. బాక్సాఫీస్ వద్ద అంతగా సెన్సేషన్ సృష్టించలేకపోయింది. మొదటి రోజే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ సినిమా కలెక్షన్స్ మాత్రం షారుఖ్ రేంజ్‌లో రాబట్టలేకపోయింది. ఈ సినిమా తొలి రోజు రూ.58 కోట్ల కలెక్షన్లు రాబట్టింది. ఇక షారుఖ్ కెరీర్‌లో అత్యంత లీస్ట్ కలెక్షన్స్ వచ్చింది ఈ సినిమాకే. మరోవైపు ప్రభాస్ 'ఆదిపురుష్' సినిమా కంటే 'డంకీ' తక్కువ కలెక్షన్స్ అందుకుందని ఇండస్ట్రీలో టాక్.

## డియర్ దేవా..
# బాక్సాఫీస్ ఫైర్
### సలార్‌పై చిరు ప్రశంసలు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం సలార్ భారీ అంచనాల నడుమ శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు అంతటా పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో భారీ ఓపెనింగ్స్ రాబడుతున్నది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు సైతం ఈ సినిమా చూసేందుకు బారులుతీరున్నారు. అయితే ఈ సినిమా చూసిన మెగాస్టార్ చిరంజీవి సలార్‌పై ప్రశంసలు కురిపించాడు. డియర్ దేవా (ప్రభాస్)కి ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. సలార్ సీజ్ ఫైర్ బాక్సాఫీస్ వద్ద అదరగొడుతుంది. అద్భుతమైన సినిమాను తెరకెక్కించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ కు కుడోస్. పృథ్విరాజ్ సుకుమారన్, శృతి హాసన్, జగపతి బాబు ఈ సినిమాలో అద్భుతంగా నటించారు. మిగతా టెక్నికల్ టీం అంతా సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ప్రతి ఒక్కరికీ అభినందనలు అంటూ చిరు ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ మూవీకి చిరు రివ్యూ ఇవ్వడంతో ప్రభాస్ ఫ్యాన్స్ సంతోషంలో మునిగిపోతున్నారు.

## సలార్ బ్యాక్‌గ్రౌండ్
# మ్యూజిక్ అదుర్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'సలార్. దేశవ్యాప్తంగా భారీ అంచనాల నడుమ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు అంతటా పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో భారీ ఓపెనింగ్స్ రాబడుతున్నది. అయితే ప్రశాంత్‌నీల్ సినిమాలలో పాటల కంటే బీజీఎం(బ్యాక్ గ్రౌండ్ స్కోర్)కే ఎక్కువ క్రేజ్ ఉంటుదన్న విషయం తెలిసిందే. కేజీఎఫ్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డు సృష్టించడానికి కూడా ముఖ్య కారణం బీజీఎం. రాఖీ ఎలివేషన్ అప్పుడు అయిన, గరుడ ఎంట్రీ సీన్ అయిన సినిమాను నడిపించింది బీజీఎం అని చెప్పకతప్పదు.ఇదిలావుంటే.. లేటెస్ట్‌గా వచ్చిన సలార్‌లో కూడా బీజీఎం ప్రధాన బలంగా పనిచేసింది. ముఖ్యంగా ప్రభాస్ ఎంట్రీ బీజీఎం గూస్ బంప్స్ తెప్పిచింది. ఇక ఈ సినిమాకు ప్రధాన బలమైన బీజీఎంను తాజాగా చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది.

'సౌండ్ ఆఫ్ సలార్' పేరుతో ఈ వీడియోను విడుదల చేయగా.. రవి బస్రూర్ సంగీత సారథ్యంలో రూపొందిన ఈ అద్భుతమైన సౌండ్ ట్రాక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.




# సంక్రాంతి బరిలో కొత్త సినిమాలు
## తగ్గేదే ..లేదంటున్న నిర్మాతలు

సంక్రాంతి పండగ తెలుగు సినిమా ప్రేక్షకులకి ఇంకా ప్రాముఖ్యమైనది. ఈ పండగకి తెలుగు సినిమాలు విడుదలవడం, ప్రేక్షకులు విపరీతంగా చూడటం, నిర్మాతలకి కాసుల వర్షం కురియడం పరిపాటి. అందుకనే సంక్రాంతికి మూడు నాలుగు సినిమాలు విడుదలవుతూ ఉంటాయి. అయితే అవి విడుదలైనప్పుడు రెండు సినిమాలు ఒకే తేదీలో కాకుండా ఒక్కోరోజు ఒక్కో సినిమా విడుదలయేటట్టు చూసుకుంటారు. కానీ ఈసారి ఎక్కువ సినిమాలు, అదే ఒకటే రోజు రెండు సినిమాలు విడుదలవడంతో నిర్మాతలు తెలుగు ఫిలిం ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఒకేరోజు అన్ని సినిమాలు విడుదల కాకుండా ఒకరోజు అటుఇటుగా విడుదల చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వచ్చింది. ఈ సమావేశం తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి నిర్మాతలు నాగవంశీ (గుంటూరు కారం), విశ్వ ప్రసాద్ (ఈగల్), శ్రీనివాస్ చిట్టూరి (నా సామి రంగ) హాజరు అయినట్టుగా తెలిసింది. 'హనుమాన్' నిర్మాత నిరంజన్ రెడ్డి ఈ సమావేశానికి రాలేదు, అతని కోసం ఒక అరగంటపాటు ఎదురుచూసినా అతను రాలేను అని చెప్పినట్టుగా సమాచారం. అయితే 'సైంధవ్' నిర్మాత సెన్సారు కార్యక్రమాల్లో బిజీగా ఉండటంతో దర్శకుడు శైలేష్ కొలను హాజరయినట్టుగా తెలిసింది. ఈ సినిమాలే కాకుండా ఇంకో రెండు డబ్బింగ్ సినిమాలు కూడా సంక్రాంతికి విడుదలవుతున్నాయి, కానీ ఇక్కడ తెలుగు సినిమాలకే ప్రాముఖ్యం ఇవ్వనున్నారు అని కూడా తెలుస్తోంది. ఈ సమావేశంలో జనవరి 12న విడుదలయ్యే 'గుంటూరు కారం', 'హనుమాన్' నిర్మాతలని ఒకరోజు ముందుకు జరపాలని సూచించారని తెలుస్తోంది. ఎందుకంటే ఒకేరోజు రెండు సినిమాలంటే రెవిన్యూ పోతుంది అనే ఉద్దేశంతో చెప్పారు, 'హనుమాన్' నిర్మాతలు తమకి హిందీ భాషతో ఒప్పదం అయి పొయింది అందుకని ముందుకు జరగడం కష్టం అని చెప్పినట్టుగా తెలిసింది. ఇక 'గుంటూరు కారం' నిర్మాతలు అలోచించి చెప్తాం అని అన్నట్టుగా తెలిసింది. 'నా సామి రంగ' నిర్మాత తమ సినిమా కథ సంక్రాంతి పండగ నేపథ్యంలో ఉంటుంది కాబట్టి, విడుదల వాయిదా వెయ్యడం కష్టం అని చెప్పారు. అయితే మిగతా సినిమాలన్నీ జనవరి 13, 14, 15 తేదీల్లో విడుదలవుతున్నాయి. మొత్తంమీద ఈ సమావేశం చర్చలు అంత సానుకూలంగా జరగలేదనే చెప్పాలి.







# ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్‌పై చెర్రీ దంపతులు

టాలీవుడ్ మెగా హీరో రామ్ చరణ్ దంపతులు మరో అరుదైన ఘనత సాధించారు. తాజాగా వీరిద్దరూ ప్రతిష్టాత్మక ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్ పేజీపై దర్శనమిచ్చారు. అయితే ఇప్పటివరకు ఏ టాలీవుడ్ జంట ఇలా ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్ పేజీపై కనిపించలేదు. మొదటిసారి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు రామ్ చరణ్ దంపతులు. దీంతో మెగా ఫ్యాన్స్ సంతోషంలో మునిగిపోతున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి. ఫోర్బ్స్ మ్యాగజైన్ ఇంటర్వ్యూలో భాగంగా ఈ ఫొటో షూట్ జరుగగా.. సూపర్ కపుల్ అంటూ కవర్ పేజీపై క్యాప్షన్ ఇచ్చారు. ఈ ఫొటోలో పింక్ కలర్ డిజైనర్ డ్రెసుల్లో చరణ్, ఉపాసన ఎంతో అందంగా కనిపిస్తున్నారు. రామ్ చరణ్. ఉపాసనల లవ్ స్టోరీ, వైవాహిక జీవితంలో ఒకరినొకరు ఎలా సపోర్ట్ చేసుకుంటున్నారు. క్లీంకార వారి జీవితంలోకి వచ్చాక ఎలాంటి మార్పులు వచ్చాయి అనేది ఈ ఇంటర్వ్యూలో వెల్లడించారు ఈ మెగా జంట.




## ఏషియన్ వీక్లీ జాబితాలో
# 25వ స్థానంలో ఎన్టీఆర్

'ఆర్‌ఆర్‌ఆర్'తో గ్లోబల్‌స్టార్‌గా అవతరించిన అగ్రహీరో ఎన్టీఆర్ మరో ఘనతను కూడా సొంతం చేసుకున్నాడు. ఆసియాలో 2023 టాప్ 50లో నిలిచిన నటుల జాబితాను 'ఏషియన్ వీక్లీ' ప్రకటించింది. అందులో 25వ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ జాబితాలో షారుక్‌ఖాన్ ప్రథమ స్థానంలో నిలవగా, పలువురు బాలీవుడ్ నటులు కూడా ఇందులో చోటు దక్కించుకున్నారు. అయితే, తెలుగు సినిమా నుంచి ఈ జాబితాలో స్థానం సంపాదించుకున్న ఏకైక నటుడు ఎన్టీఆర్ మాత్రమే. 'ఈస్టర్న్ ఐ 2023' పేరిట ఈ జాబితాను విడుదల చేశారు. దీనితోపాటుగా అమెరికన్ మ్యాగజైన్ 'వెరైటీ' ఇటీవల ప్రకటించిన 500మంది అత్యంత ప్రతిభాశీలుర జాబితాలో తారక్, రాజమౌళీలకు చోటు దక్కడం విశేషం. ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం తారక్ 'దేవర' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయిక. సైఫ్ ఆలీఖాన్ ప్రతినాయకునిగా నటిస్తున్నారు. కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజ్‌లో తొలిభాగం ఏప్రిల్ 5న విడుదల కానుంది.



# ట్రాఫిక్ జామ్ నియంత్రణలో పోలీసులు విఫలమా.?

- ఉదయం సాయంత్రం వేళల్లో వాహనాదారులకు ప్రత్యక్ష నరకమే
- ట్రాఫిక్ జాములపై దృష్టి పెట్టని ఉన్నత అధికారులు
- నిత్యం జామ్‌ల వద్ద నియంత్రణకు సిబ్బంది కరువు
- వాహన తనిఖీలు ముఖ్యమా.? ట్రాఫిక్ జామ్ సమస్య గాలికేనా.?
- ట్రాఫిక్ జామ్ లపై రేవంత్ ప్రభుత్వం దృష్టి సారించేనా.? సమస్య తీర్చేనా.?



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** అమ్మో హైదరాబాద్ అంటేనే ట్రాఫిక్ కష్టాలే. నిత్యం పద్మ వ్యూహముగా వాహనాల ప్రవాహం ఉంటుంది. హైదరాబాదులో వాహనాదారులకు నిత్యం ట్రాఫిక్ తో చుక్కలు చూస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను నియంత్రించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరుగుతున్న ఫుట్ పాత్ ల, రోడ్ల ఆక్రమణలతో ముఖ్యంగా పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకపుల్, మేహదీపట్నం, మసాబ్ ట్యాంక్, అసెంబ్లీ, హిమయత్ నగర్, మియాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్ ట్రాఫిక్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో లేకపోవడంతో హైదరాబాద్ సిటీ జనాలకు నడిరోడ్డుపైనే నరకం చూస్తున్నారు సిగ్నల్స్ వద్ద కూడా ట్రాఫిక్ పోలీసులు కొన్ని గంటల పాటు లేకపోవడంతో ఈ సమస్య సర్వసాధారణంగా మారింది. ఉన్న కొద్ది పార్టీ సిబ్బంది వాహనాల తనిఖీలతోనే సమయం వెళ్లబుచ్చుతున్నారు తప్ప ట్రాఫిక్ జామ్ కాకుండా ఎక్కడ చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఉదయం, సాయంత్రం వేళలో ట్రాఫిక్ జామ్ లతో నరకమే..

ముఖ్యం ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు వాహనదారులను, ట్యాంక్‌బండ్, హుస్సేన్ సాగర్‌కు ప్రాంతాల వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది రాంగ్ రూట్ వచ్చి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించడంతోపాటు సరైన డ్రైవింగ్ శిక్షణ లేకుండానే రోడ్లపైకి వస్తుండడంతో వాహనదారులు రోడ్డుపైనే గంటల కొద్ది ఇరుక్కోవాల్సి వస్తుంది.

### సరైన ప్రణాళికలు లేక

ప్రభుత్వ, ప్రైవేట్‌ఉద్యోగులు, వ్యాపారులు, స్టూడెంట్స్, బస్సుల్లో ప్రయాణించేవారు ఇలా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ జామ్ తో కష్టాలు పడుతున్నారు. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, మెహిదీపట్నం, ట్యాంక్‌బండ్, హబ్సిగూడ, ఉప్పల్, సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తా, బేగంపేట ఏరియాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మంత్రులు, ఎమ్మెల్యేల కాన్వాయ్‌లు, వీఐపీ రాకపోకలతో ట్రాఫిక్ జామ్ అవుతుందని ట్రాఫిక్ పోలీసులు సైతం మంత్రుల కాన్వాయ్ కోసం ఇష్టరాజ్యంగా ట్రాఫిక్ ఆపడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధారణ ప్రజల వలె టాపిక్కు ఇబ్బందులు కలవకుండా వెళ్తుంటే ట్రాఫిక్ పోలీసులు మాత్రం అతి ఉత్సాహం ప్రదర్శించి వాహనాలు ఆపడం ఎంతవరకు సమంజసం అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ జామ్ ప్రాంతాలను గుర్తించి అక్కడ సిబ్బందిని ఏర్పాటు చేస్తే చాలా వరకు సమస్యలు తీరతాయని కానీ సిబ్బంది అంతా వాహనాల తనిఖీ పేరుతో గుంపులు గుంపులుగా ఒకే దగ్గర ఉండడంతో ఆయా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ జాములకు సర్వసాధారణంగా మారింది. లాలాపేట అంబేద్కర్ విగ్రహం వద్ద



సాయంత్రం వేళ నిత్యం ట్రాఫిక్ జామ్ ఉంటున్న అక్కడ ఒక్క సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం లేదు దానితో తార్నాక కొరకు ట్రాఫిక్ జామ్ అవుతుందని వాహనాదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అనేక చిన్న చిన్న చౌరస్తాల వల్ల నిత్యం ట్రాఫిక్ జాములు ఏర్పడుతున్నాయని అక్కడ ఉదయం సాయంత్రం సిబ్బందిని నియమిస్తే ట్రాఫిక్ జాముల సమస్యలు తీరతాయని దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెడితే బాగుంటుందని వాహనదారులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సాయి నగర్ ప్రజలను గాలికి వదిలేసారుగా

- వాళ్ల సొంతింటి కళ నెరవేరేది ఎప్పుడో.?
- కిరాయిలు కట్టలేక,అవస్థలు ఆత్మహత్యలు నీకు కనిపిస్త లేవా.?
- 8 ఏళ్లు గడుస్తున్నా పూర్తి గాని డబల్ బెడ్రూంల నిర్మాణం
- నెల రోజుల్లో పంపిణీ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన
- 3వ సారీ గెలిపించిన కూడా ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నారు
- సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్





**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి దూరంలో ఉంది అయిన ప్రతిపక్ష నాయకులు సరైనోళ్లు లేక పాలన చేయలేక సమస్యలు తీర్చలేక ఉన్న నాయకులే మళ్లీమళ్లీ గెలుస్తున్నారు. 8 సంవత్సరాల క్రితం మాజీ మంత్రి పద్మారావు గౌడ్ చేపట్టిన తార్నాక డివిజన్ సాయి నగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సిపిఐ నాయకులు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సంవత్సరంలోపు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఉమ్మడి గృహప్రవేశం చేపిస్తానని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కు 8 ఏళ్లు గడుస్తున్నా నేటికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణ దశలోనే ఉన్నాయని తెలియకపోవడం సిగ్గుచేటు అన్నారు. సంవత్సరాలుగావస్తున్న నేటికీ పనులు పూర్తి చేయక కేటాయించకపోవడంతో కిరాయి ఇండ్లలో నివసిస్తూ అద్దెలు కట్టలేక అనేక అవస్థలకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవస్థలను దృష్టిలో ఉంచుకొని సత్వరమే శరవేగంగా నిర్మాణం పూర్తి చేసి అర్హులైన పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే ని డిమాండ్ చేశారు.ఏలాంటి అవకతవకలకు పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కు అనేకమార్లు కలిసి తమ సమస్యలు విన్నవించుకున్న రేపు, మాపు అంటూ జాప్యం చేస్తున్నారు తప్ప ఇండ్లను పూర్తి చేయలేదని కావాలని ప్రజలకు ఎవరికి కేటాయిస్తలేరని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కేటాయించే యోచనలో స్థానిక ఎమ్మెల్యే ఉన్నారని అలా చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.నెల రోజుల్లో ఇండ్ల పంపిణీ జరగాలని , లేనియెడల బాధితులతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని అదేవిధంగా గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి సమస్యను వివరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శిలు కొమరెల్లి బాబు, తార్నాక డివిజన్ సహాయ కార్యదర్శి గువ్వల మల్లేష్, శ్రీహరి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గౌరీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## 11 ఏళ్ల బాలికను గర్భవతిని చేసిన కామాంధునికి 60 ఏళ్లు జైలు శిక్ష



**నల్గొండ(ప్రశ్న న్యూస్)** పదకొండేళ్ల బాలికకు మాయ మాటలు చెప్పి, ఆమెపై అత్యాచారానికి పాల్పడిన ఒక వ్యక్తికి నల్గొండ జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి తిరుపతి, 60 ఏళ్ల జైలు శిక్ష విధించారు. నల్గొండ శివార్లలో ఉంటున్న బాలికకు నిజాముద్దీన్ అనే 36 ఏళ్ల వ్యక్తి మాయ మాటలుచెప్పి, అత్యా చారానికి పాల్పడ్డాడు. దీంతో ఆమె గర్భవతి అయింది. బాధిత బాలిక బంధువుల ఫిర్యాదు మేరకు నల్గొండ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు సాగించారు.నిందితుడు నిజాముద్దీన్ పై పోక్సోతో పాటు పలు కేసులు పెట్టారు. ఈ కేసులో శు క్రవారం న్యాయమూర్తి తీర్పు చెబుతూ పోక్సోతోపాటు మరో రెండు సెక్షన్ల కింద మూడు వేర్వేరు నేరాలకు సంబంధించి ఒక్కొక్క నేరానికి 20 ఏళ్ల చొప్పున 60 ఏళ్ల జైలు శిక్ష విధించారు. అయితే ఈ మూడు శిక్షలను ఏకకాలంలో అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బాలికకు 10 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని కూడా ఆదేశించారు. ఇది కాకుండా నేరస్థుడికి 60 వేల రూపాయల జరిమానా విధించారు.

## ఖమ్మం జిల్లాలోడ్రగ్స్ తయారీ ముఠా గుట్టురట్టు



**ఖమ్మం( ప్రశ్న న్యూస్)** ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారం గూడెంలోని ఓ గోడౌన్‌లో గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత డ్రగ్‌ను తయారు చేస్తున్నట్టు పక్కా సమచారంతో డ్రగ్ కంట్రోలర్ అధికారులు శనివారం గోడౌన్‌పై దాడులు నిర్వహించి 4 కోట్ల 35 లక్షల విలువైన ముడిసరుకును స్వాధీనం చేసుకున్నారు. గోడౌన్‌లో నిషేధిత డ్రగ్ తయారు చేస్తున్న నిందితుడు సతీష్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు అధికారులు.

## రాష్ట్రపతికి విడ్కోలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శితాకాల విడిది పూర్తి చేసుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ శనివారం ఢిల్లీకి తిరిగివెళ్లారు. హకిం పేటలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్ రాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు వీడ్కోలు పలికారు.

## మాజీ ప్రధాని పివి నరసింహారావుకు గవర్నర్ నివాళులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**మాజీ ప్రధాని పివి నరసింహరావు వర్ధంతి నేపథ్యంలో శనివారం నాడు పివిఆర్ మార్గ్ లోని పివిఆర్ జ్ఞనభూమి లో గవర్నర్ డాక్టర్ తమళిసై సౌందర్ రాజన్ నివాళులర్పించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588